సాక్షి 24|7
ప్రకాశం
గురువారం 31-8-2017



● ఓ బొజ్జ గణపయ్య.. నీ బంటు నేనయ్య

పూలు, పండ్లు, మిరుమిట్లు గొలిపే ఆభరణాలతో సుందరంగా అలంకరించిన ఈ గణనాథుని ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. బంకమట్టితో తయారు చేసిన ఈ మూషిక వాహనుడి విగ్రహం ఒంగోలు నగరంలోని విన్నకోటవారి వీధిలో కొలువుదీరింది.

- సెంటర్ స్ప్రెడ్‌లో...

# పల్లెకు జ్వరం

- జిల్లాలో విజృంభిస్తున్న విష జ్వరాలు
- తురకపాలెంలో 400 మందికి పైగా బాధితులు
- జ్వరపీడితులతో కిటకిట లాడుతున్న ఆస్పత్రులు



జ్వరంతో బాధపడుతున్న తురకపాలెంకు చెందిన తిరుపతయ్య

తాళ్లూరు/సీఎస్‌పురం :

పల్లెలు మంచంపట్టాయి. వాతావరణంలో వచ్చిన మార్పులు, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో గ్రామీణులు జ్వరాలతో బాధపడుతున్నారు. మండలంలోని తోట వెంగన్నపాలెం, వెలుగువారిపాలెం, తురకపాలెం గ్రామాల్లో జ్వరపీడితులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఎక్కువ మంది చికున్‌గున్యా, వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. తురకపాలెం మిల్లు బజారులో సైడు కాలువలు సక్రమంగా లేక పోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిల్వ ఉంటోంది. చిన్న చిన్న ఇరుకు వీధుల్లో మురుగు నిల్వ ఉంటోంది. గ్రామంలో 2500 మంది జనాభా ఉంటే అందులో సుమారు 400 మంది జ్వరపీడితులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. జ్వరంతో బాధపడుతున్న వారిలో అంబటి నాగిరెడ్డి, యోగమ్మ, హనుమారెడ్డి, అంబటి సుబ్బులు, గంగిరెడ్డి వీరనారాయణ, బూచేపల్లి చిననాగిరెడ్డి, కోటేశ్వరమ్మ, కుమ్మిత విజయ, కుమ్మిత తిరుపతమ్మ, అల్లంశెట్టి అంజయ్య, కుమ్మిత పెద నాగిరెడ్డి, నాగులు, అంబటి ఆదినారాయణ, కోండారెడ్డితో పాటు పలువురు జ్వరాలతో బాధపడుతున్నారు. జ్వరాలతో పాటు కాళ్లు, కీళ్ల నొప్పులతో జనం అల్లాడిపోతున్నారు. ఒంగోలు, గుంటూరుల్లోని పలు ప్రైవేట్

- మిగతా 2లో ▶

# పక్షపాత పర్వంలో!



ఎంపీడీఓకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు

- రాజ్యాంగ నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్న టీడీపీ ప్రభుత్వం
- అధికారుల కుర్చీల్లో పార్టీ నేతలు
- లబ్ధిదారుల ఎంపికలో జోక్యం
- ప్రతి చోటా ఇదే సీన్
- తాజా వేదిక కంభం ఎంపీడీఓ కార్యాలయం
- అర్ధరాత్రిలో కూడా కార్యాలయంలో సిబ్బంది

ప్రజాస్వామ్యంలో పక్షపాత పర్వం కొనసాగుతూనే ఉంది. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు ఆ పార్టీ అనుయాయులకు మాత్రమే కేటాయిస్తున్న విషయం విధితమే. జన్మభూమి కమిటీల రాకతో అధికారులు కూడా ప్రేక్షక పాత్ర వహించాల్సి వస్తోంది. ఇలాంటి డ్రామాకు కంభం ఎంపీడీఓ కార్యాలయం తాజా వేదికగా మారింది.

– కంభం

కంభం మండలంలో 2017–18 సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మొండి చేయి చూపించేందుకు మార్గం సిద్ధమైంది. వారికి ముందస్తు సమాచారం లేకుండా మంగళవారం ఇంటర్వ్యూలున్నాయని అదే రోజు దినపత్రికల్లో ప్రచురించి తూతూ మంత్రంగా దరఖాస్తులు స్వీకరించారు. దీనిపై సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. అర్హులకు న్యాయం చేయాల్సిన అధికారులు సైతం పార్టీ నాయకులకు తలొగ్గి ఎంపీడీఓ కార్యాలయాన్ని వారి చేతుల్లో పెట్టేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు తాము ముందుగానే సిద్ధం చేసుకున్న లబ్ధిదారుల జాబితాను మంగళవారం ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసేందుకు సిద్ధమై అడ్డంగా బుక్కయ్యారు.

**ఎమ్మెల్యే బావమరిది కనుసన్నల్లో..**

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి బావమరిది మంగళవారం రాత్రి ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్ ఎదురుగా

- మిగతా 2లో ▶



7 లో

ప్రయాణికులంతా ఆదమరచి నిద్రిస్తున్న వేళ అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాలి బూడిదైంది. డ్రైవర్ అప్రమత్తతో బస్సులోని 43 మంది ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. ఈ ఘటన బుధవారం వేకువ జామున హెచ్‌ంపాడు మండలంలో జరిగింది.

# మృగాడు దొరికాడు

- చిన్నారి సియోను హత్య కేసు ఛేదించిన పోలీసులు
- నిందితుడు రావూరి పెద పేరయ్య అరెస్ట్
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సత్య ఏసుబాబు

6లో

# పల్లెకు జ్వరం



తురకపాలెంలో ప్రధాన వీధిలో మురుగు నిల్వ

▶ మొదటి పేజీ తరువాయి

వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారు.

## మోతాదుకు మించి యాంటీ బయాటిక్స్‌తో ఇబ్బంది

పల్లెల్లో జ్వరపీడితులు ఎక్కువ మంది ఆర్‌ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. వారు మోతాదుకు మించి యాంటీబయాటిక్స్ వాడుతుంటుండటంతో ప్లేట్‌లెట్స్ తగ్గిపోతున్నాయని ప్రభుత్వ వైద్యులు చెబుతున్నారు. జ్వరపీడితులు గత్యంతరం లేక వారినే ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది జ్వరపీడితులకు పారాసిట్మాల్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో సంతృప్తి చెందని రోగులు ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు. వారు అందిన కాడికి దండుకుంటూ డెంగీ లక్షణాల పేరుతో ప్లేట్‌లెట్స్ తగ్గాయంటూ వేలకు వేలు ఫీజుల వసూలు చేస్తున్నారు. ఆర్‌ఎంపీలు కూడా తమకు అనుకువగా ఉన్న వైద్యశాలలకే సిఫార్స్ చేస్తున్నారు.

## పారిశుద్ధ్యం అధ్వానం

ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఎక్కడి మురుగు అక్కడ పేరుకుపోయింది. మురుగు వెళ్లే దారిలేక వీధుల్లో నిల్వ ఉంటోంది. గ్రామంలో చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతీ కుటుంబంలో ఒకరిద్దరు జ్వరాలతో బాధపడుతున్నారు. నిత్యం వ్యవసాయ పనులు, పశుపోషణ, కూలి చేసుకుని జీవనం సాగించే ప్రజలకు జ్వరాలు మరిన్ని కష్టాలు తెచ్చి పెట్టాయి.

## తీరక లేని ఆర్‌ఎంపీలు

మండల కేంద్రం తాళ్లూరు, తూర్పుగంగవరంలోని పలువురు ఆర్‌ఎంపీలు తీరక లేకుండా ఉన్నారు. జ్వరపీడితులు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించి చికిత్స పొందాలంటే వేలకు వేలు ఖర్చు అవుతోందని వాపోతున్నారు. ఆర్‌ఎంపీలు ఉదయం నుంచి రాత్రి వరకు తీరిక లేకుండా సెలైన్లు కడుతూ వైద్యం చేస్తూ గ్రామాల్లోనే గడుపుతున్నారు. జ్వరం తగ్గే వరకూ చికిత్స అందించేందుకు ఆర్‌ఎంపీలు కాంట్రాక్ట్ మాట్లాడుకుంటున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా ఆయా గ్రామాల్లో మొక్కుబడిగా వైద్యశిబిరం నిర్వహించి మమ..అని పిస్తున్నారు.







జ్వరంతో బాధపడుతూ సెలైన్ కట్టించుకున్న అనంత శ్రీనివాసరెడ్డి, గోపి, కూటాల మంగమ్మ

## ఆశంవారిపల్లిలో చికున్‌గున్యా

సీఎస్‌పురం మండలంలోని ఆశంవారిపల్లి ప్రజలను చికున్‌గున్యా జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. గ్రామంలో ప్రతీ ఇంట్లో ఇద్దరు, ముగ్గురు చొప్పున జ్వరాలతో బాధపడుతున్నారు. జ్వరాల కారణంగా కీళ్ల, కాళ్ల నొప్పులు వస్తున్నాయని జ్వరపీడితులు వాపోతున్నారు. గిడ్డి పెద పిచ్చయ్య, ఆయన భార్య గురమ్మ, కాకర్ల వెకట సుబ్బమ్మ, నారాయణమ్మ, ఒకే కుటుంబానికి చెందిన గిడ్డి గంగయ్య, నారాయణమ్మ, తిరిపాలమ్మ, వెంకట సుబ్బయ్య, జ్యోతి, నాగచైతన్య, మరో కుటుంబానికి చెందిన గిడ్డి బాలగురవయ్య, గురవయ్య, పెద గంగయ్య, మద్దెబోయిన రమణయ్య, ముసలయ్య, వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మమ్మ, మరో కుటుంబానికి చెందిన మద్దెబోయిన చిన ఆదిలక్ష్మమ్మ, తిరుపతయ్య, నారాయణ, ఆదిలక్ష్మమ్మలు జ్వరంతో బాధ పడుతున్నారు. సీఎస్‌పురంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళితే పట్టించుకునే దిక్కులేదని, చేసేది లేక ప్రైవేట్ వైద్యశాలలో వేలకు వేలు ఖర్చు చేసి వైద్యం చేయించుకోవాల్సి వస్తోందంటూ జ్వరపీడితులు వాపోతున్నారు.





జ్వరంతో బాధపడుతున్న గిడ్డి పెద పిచ్చయ్య, కాకర్ల వెంకట సుబ్బమ్మ



# పక్షపాత పర్వంలో!

▶ మొదటి పేజీ తరువాయి

కూర్చొని ఈ తతంగాన్ని నడిపించాడు. విషయం తెలుసుకున్న షెడ్యూల్డు కులాల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు, ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాలెంరాజు రాత్రి పదకొండు గంటల సమయంలో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఎంపీడీఓను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదు. తాను సెలవుల్లో ఉన్నానని కార్యాలయంలోని సిబ్బంది దీనికి బాధ్యత వహించాలని వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పి ఆమె కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. దీంతో నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి ప్రక్రియను అడ్డుకున్నారు.

## అర్హులకు మళ్లీ నిరాశే?

మండలంలో 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ -106, బీసీ -50, కాపు-70, మైనారిటీ-37, ఎస్టీ-5, క్రిస్టియన్ మైనారిటీ-1 యూనిట్లను కేటాయించారు. రుణాలకు సంబంధించి ఆన్‌లైన్ అప్‌డేట్ ప్రక్రియ 29వ తేదీకి ముగియనుండగా అధికారులు అదే రోజు ఇంటర్వ్యూలు నిర్వహించడంపై తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. టీడీపీ నాయకులు ముందుగానే కులాల వారిగా జాబితాలను సిద్ధం చేసుకొని అధికారుల చేత తూతూమంత్రంగా ఇంటర్వ్యూలు నిర్వహించి వారు సిద్ధం చేసుకున్న అభ్యర్థులకే రుణాలు అందేలా ప్రణాళిక తయారు చేసుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం ముట్టడి

సబ్సిడీ రుణాల్లో అర్హులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ ఎస్సీ సంఘాల నాయకులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. గేటుకు తాళం తీయనీయకుండా కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. సిబ్బందిని సైతం లోపలికి పోనివ్వకపోవడంతో 12 గంటల వరకు కార్యాలయ సిబ్బంది బయట చెట్ల కింద కూర్చుండిపోయారు. ఎంపీడీఓ వచ్చి తమకు హామీ ఇస్తే తప్ప ఆఫీసులోకి సిబ్బందిని పంపమని తేల్చి చెప్పారు. విషయం తెలుసుకున్న ఏఎస్సై అహరోన్ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ఎంపీడీఓపై నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణాల ఎంపిక ప్రక్రియలోన్ల కమిటీ నాయకులు, అధికారులు చేయాలే తప్ప.. ఎమ్మెల్యే బావమరిది కార్యాలయంలో కూర్చోవడం ఏంటని ఆయన ఏమైనా కమిటీ సభ్యుడా అని నిలదీశారు. అర్హులైన ఎస్సీలకు న్యాయం జరగని పక్షంలో ఆందోళన చేపడతామని తెలిపారు. అనంతరం ఆమె.. పలుసార్లు ఎమ్మెల్యే అశోక్ రెడ్డితో ఫోన్లో మంతనాలు జరిపిన అనంతరం అర్హులకు రుణాలు అందేలా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి నేదరపల్లి జయరాజ్, బీఎస్పీ జిల్లా కన్వీనర్ పానుగంటి సతీష్, కాకర్ల మనోజ్‌కుమార్, మాలమహానాడు నాయకుడు కల్వకూరి అబ్రహం, పలువురు ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కంప్యూటర్ ఆపరేటర్ పక్కన కుర్చీలో కూర్చొని ఉన్న ఎమ్మెల్యే బావమరిది



కార్యాలయానికి తాళాలు వేయడంతో చెట్ల కింద కూర్చున్న సిబ్బంది

# నవరత్నాల సభ జయప్రదం చేయండి

*– వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బాలినేని*

**ఒంగోలు అర్బన్:** ఒంగోలులోని సీతారామ కల్యాణమండపంలో నేడు జరిగే వైఎస్సార్‌సీపీ నవరత్నాల సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన అన్ని వర్గాల సంక్షేమానికి సంబంధించి 9 పథకాలతో నవ్యాంధ్రకు నవరత్నాల పేరుతో నియోజకవర్గ స్థాయిలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఉరేసుకుని బేల్దారీ ఆత్మహత్య

**తాళ్లూరు :** ఉరేసుకుని బేల్దారీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలోని నాగంబొట్లపాలెం–లక్కవరం మధ్యలో బుధవారం వెలుగు చూసింది. వివరాలు.. దర్శి మండలం బొట్లపాలేనికి చెందిన బేల్దారి తమ్మిశెట్టి శివరాజు (21)కు 13 నెలల క్రితం నాగంబొట్లపాలేనికి చెందిన వెంకట రమణతో వివాహమైంది. వారికి నెల వయసున్న కుమారుడు ఉన్నాడు. శివరాజు హైదరాబాద్‌లో బేల్దారీ మేస్త్రిగా పనిచేస్తూ ఉంటాడు. వినాయక చవితికి భార్య వద్దకు వచ్చాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం చెట్టుకు నిర్జీవంగా వేలాడుతూ కనిపించాడు. ఆ దారిన వెళ్లే వారు గమనించి బంధువులకు సమాచారం ఇచ్చారు. తన సెల్‌ఫోన్‌లో తన చావుకు ఎవరూ కారణం కాదని, తన సంపాదన కుటుంబ పోషణకు సరిపోవడం లేదని, ఆవేదనతో ఆత్మహత్య చేసుకున్నట్లు రికార్డు చేసి ఉంది. ఎస్‌ఐ మహేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

## మహిళ ఉసురు తీసిన వాగు

**దాసల్లపల్లి (పొదిలి) :** ప్రమాదవశాత్తు వాగులో జారి పడి మహిళ మృతి చెందింది. ఈ సంఘటన కుంచేపల్లి పంచాయతీ దాసల్లపల్లిలో బుధవారం సాయంత్రం జరిగింది. వివరాలు.. గ్రామానికి చెందిన తాళ్లూరి మరియదాసు భార్య అంజలి (23) గేదెలు మేపు కునేందుకు పొలం వెళ్లింది. గేదెలు మూసీ వాగులో దిగడంతో వాటిని పైకి తోలేందుకు నీటిలోకి అంజలి దిగింది. అక్కడ లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఎస్‌ఐ ఎస్.సుబ్బారావు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రైలు కింద పడి యువతి మృతి

**నూజెండ్ల (వినుకొండ) :** రైలు కింద పడి ఓ యువతి మృతి చెందిన ఘటన మండలంలోని సీతారామపురం రైల్వేస్టేషన్‌లో బుధవారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ పీరా కథనం ప్రకారం.. డోన్ నుంచి గుంటూరు వెళ్తున్న పాసింజర్ రైలు కింద పడి యువతి మృతి చెందింది. ఆమెకు 18 ఏళ్లు ఉండొచ్చు. వంకాయ కలర్ ప్యాంటు, గోల్డ కలరు టాప్ వేసుకుని ఉంది. ముఖానికి నల్ల ముసుగు చుట్టుకుంది. మృతురాలు ప్రకాశం జిల్లా బయ్యారం గ్రామానికి చెందిన యువతిగా పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యువతి ఆత్మహత్య చేసుకుందా.. లేక ప్రమాదవశాత్తు రైలు కింద పడిందా.. అనే వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# భర్త ఇంటి ఎదుట మహిళ న్యాయ పోరాటం



భర్త ఇంటి ఎదుట న్యాయ పోరాటానికి దిగిన మహిళ

**చినగంజాం :** నిర్లక్ష్యం చేస్తున్నాడంటూ ఓ మహిళ తన భర్త ఇంటి ఎదుట న్యాయ పోరాటానికి దిగింది. ఈ సంఘటన మండలంలోని రాజుబంగారుపాలెం పంచాయతీ కుక్కలవారిపాలెంలో బుధవారం జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. కొత్తపట్నానికి చెందిన సుబ్బరావమ్మకు మూడేళ్ల క్రితం కుక్కలవారిపాలేనికి చెందిన గాలి రామకృష్ణారెడ్డితో వివాహం జరిగింది. మూడేళ్లు వారి కాపురం సవ్యంగానే సాగింది. ఇటీవల రామకృష్ణారెడ్డి వేరే మహిళతో వివాహేతర సంబంధం నెరుపుతూ సుబ్బరావమ్మను నిర్లక్ష్యం చేస్తున్నాడు. అంతేకాకుండా భార్యను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడు. భర్తతో పాటు అత్తమామలు కూడా ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. ఈ నేపథ్యంలో తనకు న్యాయం జరగాలని కోరుతూ ఆమె భర్త ఇంటి ముందు దీక్ష చేపట్టింది. భర్త ఆమె దీక్ష చేస్తున్న శిబిరంలోకి వచ్చి గొడవకు దిగడం గమనార్హం. స్థానికులు, మహిళా సంఘాలు ఆమెకు అండగా నిలిచాయి. సుబ్బరావమ్మకు పలువురు మహిళా, ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలికారు. బాధితురాలి నుంచి వారు వివరాలు సేకరించారు. దీక్షలో సుబ్బరావమ్మతో పాటు కూర్చొన్నారు. జిల్లా మహిళా సంఘం నాయకులు ఎం.విజయలక్ష్మి, ఎస్. భ్రమరాంబ ఉన్నారు.

# సారాబట్టీలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

- 1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
- 20 లీటర్ల నాటుసారా స్వాధీనం

**పెద్దదోర్నాల :** మండల పరిధిలోని నల్లమల అటవీ పరిసర ప్రాంతాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు బుధవారం విస్తృత దాడులు నిర్వహించారు. భారీగా నిల్వ ఉంచిన బెల్లం ఊటను ధ్వంసం చేయడంతో పాటు నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు కథనం ప్రకారం.. మండల పరిధిలోని కడపరాజుపల్లె పరిసర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అంతేకాకుండా 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి వినియోగించే డ్రమ్ములను ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. సీఐ మాట్లాడుతూ నాటుసారా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. బెల్ట్‌షాపులు నిర్వహించడం నేరమన్నారు. అధిక ధరలకు మద్యం విక్రయించినా..బెల్ట్ షాపులు నిర్వహించినా సమాచారం అందించాలని కోరారు.

# జిల్లా ట్రెజరీ డీడీ బదిలీ



డీడీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

**ఒంగోలు టూటౌన్:** జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆకుల లక్ష్మీకుమారికి ప్రమోషన్ రావడంతో బదిలీ అయ్యారు. విజయవాడలోని సర్వ శిక్షాఅభియాన్ ప్రధానా కార్యాలయంలో ఫైనాన్స్ ఆఫీసర్‌గా వెళ్తున్న సందర్భంగా బుధవారం ఏపీటీఎస్‌ఏ సంఘం నాయకులు, ట్రెజరీ ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు. ట్రెజరీలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఏపీటీఎస్‌ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్‌తో పాటు జిల్లా అధ్యక్షుడు అహ్మద్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ పి.వి.నారాయణ, వైస్ ప్రెసిడెంట్ హసీనాబేగం, ఎలీషా రాణి, సాయి, కోటి సుధీర, కమలాకర్, రాజు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా జిల్లా ట్రెజరీకి నూతన డిప్యూటీ డైరెక్టర్‌గా ఇప్పటి వరకు ఎవరినీ నియమించలేదు.

## చాకిచర్లలో డెంగీ కేసు నమోదు...

**ఉలవపాడు :** మండల పరిధిలో మరొకరికి డెంగీ జ్వరం సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. మండల పరిధిలోని చాకిచర్లలో నివాసం ఉంటున్న శెట్టిపల్లి పోలుకు వారం నుంచి జ్వరం వస్తోంది. స్థానిక వైద్యులు ఆయన నుంచి రక్తం సేకరించి పరీక్షల కోసం రిమ్స్‌కు పంపారు. అక్కడ డెంగీ పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు. దీంతో ఇప్పటి వరకూ మండలంలో డెంగీ కేసుల సంఖ్య ఏడుకు చేరింది. ఇదిలా ఉండగా పోలుకు జ్వరం తగ్గిందని వైద్య సిబ్బంది చెబుతున్నారు. అతని స్వగ్రామం ఆదిఆంధ్రపాలెంలో కూడా సర్వే చేస్తున్నట్లు తెలిపారు.

## భవిష్యం

**మేషం:** పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

**వృషభం:** శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



**మిథునం:** చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

**కర్కాటకం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

**సింహం:** పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

**కన్య:** కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

**తుల:** పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. వినోదవినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

**వృశ్చికం:** కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

**ధనుస్సు:** చిన్ననాటి మిత్రుల కలయిక. వినోదవినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

**మకరం:** శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

**కుంభం:** పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

**మీనం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

## ఎమర్జన్సీ సర్వీసులు

| | |
|---|---|
| పోలీస్ కంట్రోల్‌రూం | 100 |
| ఉమెన్ హెల్ప్‌లైన్ | 1091 |
| ఫైర్ స్టేషన్ | 101 , 08592–231101 |
| చైల్డ్‌లైన్ | 1098 |
| అత్యవసర వైద్యసహాయం | 108 |
| ప్రాథమిక వైద్య సలహా కోసం | 104 |
| కరెంట్ కాల్ సెంటర్ | 08592–283174 |
| ఎలక్ట్రిసిటీ ఫిర్యాదుల విభాగం | 1912 |
| ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం ఫిర్యాదుల విభాగం | 08592–233072, 234351 |
| రైల్వే ఎంక్వయిరీ | 139 |
| ఆర్టీసీ ఎంక్వయిరీ | 08592–32676 లేదా 9959225704 |

## ఒంగోలు నగరంలోని హాస్పిటల్స్

| | |
|---|---|
| సంఘమిత్ర హాస్పిటల్ | 08592–234599 |
| వెంకట రమణా నర్సింగ్‌హోం | 08592–282729 |
| అమృత హార్ట్ హాస్పిటల్ | 08592–234419 |
| ప్రసాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ | 08592–232002 |
| నల్లూరి నర్సింగ్‌హోం | 08592–233006 |
| విజయ హాస్పిటల్ | 08592–221221 |
| హెచ్‌సీజీఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ | 9515125354 |
| రిమ్స్ | 08592–233309 |
| శ్రీసాయిధీరజ్ నర్సింగ్‌హోం | 08592–223434 |
| కార్తికేయ కార్డియాక్ సెంటర్ | 08592–233111 |
| చందమామ పిల్లల వైద్యశాల | 08592–223036 |
| మానస తల్లీపిల్లల వైద్యశాల | 08592–220889 |
| సాయివీణ చిల్డ్రన్స్ హాస్పిటల్ | 08592–282087 |
| అమ్మ చిల్డ్రన్స్ హాస్పిటల్ | 08592–231473 |
| రవి చిన్న పిల్లల వైద్యశాల | 08592–230900 |
| దుర్గానర్సింగ్‌హోం | 08592–282869 |
| లైఫ్ హాస్పిటల్స్ | 9160905690 |
| నామినేని దంత వైద్యశాల | 08592–283122 |
| గౌతమి దంత వైద్యశాల | 9848674903 |
| సీవీఆర్ దంత వైద్యశాల | 08592–282285 |
| గుమ్మడి చెస్ట్‌హాస్పిటల్ | 08592–234474 |
| విజయ వైద్యశాల | 08592–223332 |
| శ్రీలహరి స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్ | 08592–650566 |
| శ్రీఆయుష్ ఆయుర్వేద సూపర్‌స్పెషాల్టీ హాస్పిటల్ | 08592–283503 |
| శ్రీ వెంకటేశ్వర ఫిజియోకేర్ హాస్పిటల్ | 9059531277 |

## నగరపాలక సంస్థ, నగర పంచాయతీ కమిషనర్‌లు

| | | |
|---|---|---|
| ఒంగోలు కమిషనర్ | ఎస్.వెంకటకృష్ణ | 9849905839 |
| కందుకూరు | ఎ.వెంకటేశ్వర్లు | 9849907336 |
| మార్కాపురం | ఎస్‌కె.ఫజులుల్లా | 9849907259 |
| చీరాల | బ్రహ్మయ్య | 9849907327 |
| చీమకుర్తి | ఎ.ఆదినారాయణ | 9849905839 |
| గిద్దలూరు | ఎ.శంకరరావు | 8978382340 |
| అద్దంకి | సీహెచ్.మల్లేశ్వరరావు | 8008559293 |
| కనిగిరి | కె.వి.పద్మావతి | 8978083453 |

## కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్

| | |
|---|---|
| ఏపీటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్– | 235098 |
| క్యాట్ సెంటర్– | 08592–310052, 9441010582 |
| కంప్యూటర్ కేర్ సెంటర్– | 235714 |
| సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఇంటిగ్రేటెడ్– | 233802 |
| బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్– | 234831, 230831, 227831, 233412 |
| ఐ.ఎస్.టి. కంప్యూటర్ ఎడ్యుకేషన్– | 280177 |
| నెట్‌లాజిక్– | 282588 |
| అమూల్య ఇన్ఫోటెక్– | 08592–224422, 98483 50379 |
| గేట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్– | 08592–329627 |
| క్రియేటివ్ కంప్యూటర్ స్పేస్– | 98853 96708, 99898 07708 |
| మార్వ కంప్యూటర్స్– | 08592–234867, 98851 65867, 92464 61741 |
| నిట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్– | 08592– 645478, 92464 63200 |

## పిరమిడ్ కేంద్రం

| | |
|---|---|
| పిరమిడ్ స్పిరిచ్యువల్ కేంద్రం– | 94406 22244 |

## పోలీసు అధికారులు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 9440627100 లేదా 286100 |
| జిల్లా అదనపు ఎస్పీ | 9440627101 |
| ఒంగోలు డీఎస్పీ | 9440627118 |
| ఒంగోలు వన్‌టౌన్ సీఐ | 08592–232333 లేదా 9440627119 |
| ఒంగోలు టూటౌన్ సీఐ | 08592–32674 లేదా 9440627121 |
| ఒంగోలుతాలూకా సీఐ | 0859–232407 లేదా 9440627122 |
| ఒంగోలు జీఆర్‌పీ సీఐ | 9440904870 |
| కొత్తపట్నం ఎస్సై | 9440627123 |
| ఒంగోలు ట్రాఫిక్ సీఐ | 9440627135 |
| ఒంగోలు సీసీఎస్ డీఎస్పీ | 9440627134 |
| మహిళా పీఎస్ డీఎస్పీ | 9440627169 |
| ఒంగోలు రూరల్ సీఐ | 9440627124 |
| అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ | 1503, 9440446189 |
| మెరైన్ సీఐ | 8978574818 |

## కంటి వైద్యశాలలు

| | |
|---|---|
| అరవింద కంటివైద్యశాల | 08592–228953 |
| మోడరన్ కంటి వైద్యశాల | 08592–220522 |
| చీమకుర్తి కంటి వైద్యశాల | 08592–232221 |
| శ్రీమన్నారాయణ కంటి వైద్యశాల | 08592–232021 |
| సీ ఐ హాస్పిటల్ | 9703459347 |
| శ్రీ రమణ కంటి వైద్యశాల | 08592–232441 |
| సిద్ధార్థ కంటి వైద్యశాల | 9848515535 |
| యామిని ఐ కేర్ | 08592–282848 |
| ఎల్‌వీ ప్రసాద్ ఐ వైద్యశాల(బీ.పేట) | 9502659299 |

## కంప్యూటర్ హార్డ్‌వేర్ సర్వీసింగ్

| | |
|---|---|
| షేక్ రఫీ– | 98493 87921 |
| రెడ్డి, ఎస్.ఎల్.– | 98667 14197 |
| పీఎల్ నరేంద్రకుమార్– | 98850 68186, 98499 76993 |
| పి.వెంకట్ – | 93933 85262 |
| ఆనంద్– | 92477 0277 |
| సిహెచ్ వీరబ్రహ్మం– | 9160444095 |
| దిలీప్.షేక్– | 98853 96708 |
| పి.శ్రీనివాస్– | 99851 75919 |
| అభి కంప్యూటర్స్, సేల్స్ అండ్ సర్వీస్– | 92464 66026 |
| వరున్ కంప్యూటర్స్, సేల్స్ అండ్ సర్వీస్– | 9390967636, 8019364440 |

## డిజిటల్ తరగతులపై రేపు అవగాహన కార్యక్రమం

**ఒంగోలు :** జిల్లాలో డిజిటల్ తరగతి గదులు కలిగిన 79 పాఠశాలల్లోని హెచ్ఎంలు, ప్రతి పాఠశాల నుంచి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన మరో టీచరుకు డిజిటల్ తరగతుల నిర్వహణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి పరిశీలకులుగా మోహన్ విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ తరగతి గదుల నిర్వహణపై అవగాహన కల్పించనున్నారు. డిజిటల్ తరగతులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తేనే ప్రభుత్వ రికార్డుల్లోకి చేరుతుందని, అందువలన ఇంటర్నెట్‌కు అనుసంధానంపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. హాజరయ్యే హెచ్ఎంలు, టీచర్లు సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకల్లా స్థానిక సర్వశిక్షా అభియాన్ కార్యాలయానికి రావాలని డీఈవో పేర్కొన్నారు.

## బ్లడ్‌బ్యాంకులు

| | |
|---|---|
| రెడ్‌క్రాస్– | 9848969111 |
| బిలీఫ్ బ్లడ్‌బ్యాంక్– | 08592–222345 |
| లైఫ్‌లైన్ బ్లడ్‌బ్యాంక్– | 9247023117 |

## బుల్లితెర


W

### సాక్షి TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

| | |
|---|---|
| ఉ.06.30 | నిరీక్షణ |
| ఉ.07.00 | న్యూస్ 360 |
| ఉ.07.30 | కేఎస్‌ఆర్ లైవ్ షో |
| ఉ.09.00 | రీజనల్ న్యూస్ |
| ఉ.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| ఉ.10.30 | స్క్రీన్‌ప్లే |
| ఉ.11.30 | పొలిటికల్ కారిడార్ |
| మ.02.30 | డాక్టర్స్ టైమ్ |
| సా.04.30 | మార్గం |
| సా.05.00 | స్పీడ్ న్యూస్ |
| సా.05.30 | ఉర్దూ న్యూస్ |
| రా.07.30 | పొలిటికల్ కారిడార్ |
| రా.08.00 | ఫోర్త్ ఎస్టేట్ |
| రా.09.00 | న్యూస్ 360 |
| రా.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| రా.10.30 | స్క్రీన్‌ప్లే |
| రా.11.30 | న్యూస్ ఫీచర్ |

### టీవీలో ఈరోజు సినిమాలు



**జెమిని మూవీస్**
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు





**మూవీస్ నౌ**
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ





**హెచ్‌బీవో**
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్






**సోనీ పిక్స్**
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



**మా మూవీస్**
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



**జీ సినిమా**
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

## ప్రకాశం వాతావరణం


గరిష్ఠం : 36.6° కనిష్ఠం : 26.0°



**నేడు :** చలిగాలులు వీయవచ్చు. ఉదయం వేడిగా ఉంటుంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠం 35 డిగ్రీలు, కనిష్ఠం 26 డిగ్రీలు.



**రేపు :** అక్కడక్కడా జల్లులు పడవచ్చు. ఉదయం సౌకర్యవంతంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠం 34 డిగ్రీలు, కనిష్ఠం 25 డిగ్రీలు.



**శనివారం :** చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. స్వల్పంగా గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠం 33 డిగ్రీలు, కనిష్ఠం 25 డిగ్రీలు.

## తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

| | |
|---|---|
| ఉచిత గదులు | – ఖాళీ లేవు |
| రూ.50 గదులు | – ఖాళీ లేవు |
| రూ.100 గదులు | – ఖాళీ లేవు |
| రూ.500 గదులు | – ఖాళీ లేవు |

**సేవలు**

| | |
|---|---|
| సహస్రదీపాలంకరణ సేవ | – 250 ఖాళీ ఉన్నాయి |
| వసంతోత్సవం | – 150 ఖాళీ ఉన్నాయి |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | – 200 ఖాళీ ఉన్నాయి |

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908




# మా కష్టాలు మీకు కనిపించవా..?



పొక్లెయిన్‌ను అడ్డుకున్న కాలనీవాసులు



జర్నలిస్టుల కాలనీలో ఇళ్ల ముందు నిలిచిన వర్షంనీరు

- జర్నలిస్టుల కాలనీలో జలమయమైన రోడ్లు
- ద్విచక్ర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- సైడు కాల్వల తవ్వకాన్ని అడ్డుకున్న కొత్త ఇందిరమ్మ కాలనీ వాసులు
- అధికారులపై మండిపడుతున్న కాలనీవాసులు

ఒంగోలు టూటౌన్ :

రూ.వందల కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని నాయకులు, అధికారులు గొప్పలు చెప్పుకోవడమే గానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. నగరంలో శివారు కాలనీల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది అన్న చందంగా కాలనీలు తయారయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు శివారు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రైల్వేస్టేషన్‌కు పక్కనే ఉన్న కాలనీలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి.

**మురుగునీళ్లలోనే తిరగాలా..?**

కొత్త ఇందిరమ్మ కాలనీలో మురుగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికి రోడ్లు జలమయమవడం, వర్షం నీరు బయటకు పోయే దారి లేకపోవడంతో రోజుల తరబడి మురుగు నీటితో ఇబ్బందులు పడుతున్నారు. కంకర, మట్టి రోడ్లను వేసినా సైడ్ కాల్వలు నిర్మించకపోవడంతో కాలనీవాసులు మండిపడుతున్నారు. పైగా ఇళ్లలోని మురుగునీరు కూడా బయటకు పోయే దారి లేకపోవడం, ఎక్కడివక్కడే నిలిచిపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు.

**అధికారులను అడ్డుకున్న కాలనీవాసులు**

కాలనీలో మురుగునీరు నిలిచిందన్న విషయం తెలుసుకున్న కార్పొరేషన్ అధికారులు నీటిని బయటకు పంపేందుకు పొక్లెయిన్ తీసుకువచ్చి ప్రయత్నించగా..కాలనీవాసులు అడ్డుకున్నారు. కాల్వలు తవ్వితే మా పిల్లలు కాల్వల్లో పడిపోతారని, కల్వలు తవ్వొద్దని నిలుపుదల చేశారు. దీంతో చేసిది లేక కార్పొరేషన్ సిబ్బంది వెనుదిరిగారు. ఇదిలా పక్కనే ఉన్న జర్నలిస్టు కాలనీ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రోడ్లన్నీ వాన నీటితో జలమయ్యాయి. ఇళ్లలో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వర్షంనీరు పోయే దారి లేక కాలనీవాసులు నడవడానికే ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనాలతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.సైడ్ కాల్వలు నిర్మించమని అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే పాముల బెడద ఎక్కువైందని చెబుతున్నారు. కాలనీలో అసంపూర్తిగా నిర్మించిన ఇళ్లలో చిల్లచెట్లు, పిచ్చిచెట్లు పెరిగిపోవడంతో పురుగులు, తేళ్లు, పాములకు నిలయంగా తయారై వానాకాలంలో నీళ్లలో తిరుగుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు, పాలకులు స్పందించి కాలనీలో సైడు కాల్వలు నిర్మించాలని కోరుతున్నారు.



జర్నలిస్టుల కాలనీలో ఇళ్ల ముందు నిలిచిన వర్షంనీరు

**ఎవ్వరూ పట్టించుకోవడం లేదు: సుధాకర్, జర్నలిస్టు కాలనీవాసి**



కాలనీలో డ్రైనేజీ లేకపోవడంతో వర్షంనీరు బయటకు పోయే మార్గం లేదు. పగలు, రాత్రి నీళ్లలో నడవలేక ఇబ్బందులు పడుతున్నాం. మురుగునీటితో దోమలు విజృంభిస్తున్నాయి. మా కాలనీ గురించి ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

## మందుబాబులకు జరిమానా

**ఒంగోలు సెంట్రల్ :** మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి జరిమానా విధిస్తూ ఒంగోలు ప్రత్యేక ద్వితీయశ్రేణి కోర్టు మేజిస్ట్రేట్ కె. వెంకట్రావు బుధవారం తీర్పు చెప్పారు. మొత్తం 15 కేసుల్లో రూ.16,800 జరిమానా విధించారు. అదే విధంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న ఏడుగురిని ఆర్టీఓ కార్యాలయ అధికారులు అదుపులోనికి తీసుకుని కోర్టులో హాజరుపరచగా వీరికి రూ.5,400 జరిమానా విధించారు. ఈనెల 18న నిర్లక్ష్యంగా వాహనం నడిపిన కేసులో వ్యక్తికి రూ.1000 జరిమానా విధించారు.

## జూదరులకు జరిమానా

**ఒంగోలు సెంట్రల్ :** పేకాట ఆడుతున్న వారికి జరిమానా విధిస్తూ ఒంగోలు ప్రత్యేక ద్వితీయ శ్రేణి కోర్టు మేజిస్ట్రేట్ కె. వెంకట్రావు బుధవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే..మద్దిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకట్రాజుపాలెం గ్రామంలో ఈ నెల 28న పేకాట ఆడుతున్న 11 మందికి రూ. 2,200 జరిమానా విధించారు. వీరి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రూ. 4,100లను ప్రభుత్వానికి జమ చేశారు.

## ఉద్యోగులకు పెన్షన్ లేకుండా చేయడం దుర్మార్గం

**ఒంగోలు టౌన్:** సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని కోరుతూ ఉద్యోగులు చేపట్టే ఉద్యమానికి మద్దతు ఇస్తున్నట్లు డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కేఎఫ్ బాబు, కార్యదర్శి పి. కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జీవితకాలమంతా ఉద్యోగుల చేత పని చేయించుకుని వారికి పెన్షన్ లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులకు ఎలాంటి భద్రత లేకుండా పోతుందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్, పీఎఫ్ వంటి సౌకర్యాలు రద్దు చేసి ఉద్యోగులను బజారుకీడ్చడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## ఒకటిన ఒంగోలు రానున్న అగ్రిగోల్డ్ బాధిత బస్సుయాత్ర

ఒంగోలు టౌన్:

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ పోరాట సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర సెప్టెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఒంగోలు చేరుకుంటుందని సీపీఐ నగర కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ చేపట్టిన బస్సుయాత్ర 1వ తేదీ ఒంగోలు చేరుకుంటుందన్నారు. అద్దంకి బస్టాండ్లో జరిగే బహిరంగ సభలో బాధిత అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్లు పాల్గొనాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పేరుతో ప్రజలపై అదనపు భారం




మాట్లాడుతున్న సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి

**ఒంగోలు టౌన్:** నగరంలోని ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో అదనపు భారం వేస్తున్నాయని సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో బుధవారం జరిగిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నగర కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా మాట్లాడారు. ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 130 ఏళ్లు అవుతున్నా ఇంతవరకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు. మున్సిపల్ కార్మికులకు పనిభద్రత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం 279 తీసుకువచ్చిందని, వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీఓ నెం 151 ప్రకారం మున్సిపల్ కార్మికులకు రూ.12వేల చొప్పున వేతనం చెల్లించాలన్నారు. మున్సిపల్ ఎంప్లాయీస్ నాయకుడు డి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు జీపీఎఫ్ అకౌంట్ తెరిచి వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ నగర అధ్యక్షుడు దామా శ్రీనివాసులు, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగ నాయకుడు పి. కోటేశ్వరరావు మాట్లాడారు.

**నూతన కార్యవర్గం:** మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ నగర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొల్లాబత్తిన గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొర్నెపాటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఉదరమూడి రత్నకుమారి, వర్కింగ్ ప్రసిడెంట్‌గా శ్రీరాం శ్రీనివాసరావు, కోశాధికారిగా నూకతోటి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా కె. బాలకృష్ణ, ఆర్ రాములు, బి. అక్కేశ్వరరావు, టి. విజయ్‌తో పాటు కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు చేశారు.

## మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయండి

**ఒంగోలు:** సామాజిక భద్రతలేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకోసం సెప్టెంబర్ 1న విజయవాడలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరగనున్న మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వి సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్‌కుమార్‌లు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానాన్ని భూస్థాపితం చేసి పాతపెన్షన్ విధానాన్ని పొంది కోట్లాది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాలు అన్నిస్థాయిల్లోని నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సీపీఎస్ బాధితులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## పదోన్నతులు స్కూల్ అసిస్టెంట్లకే ఇవ్వాలి

**ఒంగోలు:** హెడ్మాస్టర్ గ్రేడ్–2 పోస్టులకు కల్పించనున్న పదోన్నతుల్లో స్కూలు అసిస్టెంట్లకు మాత్రమే అవకాశం కల్పించాలని స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణకుమార్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పలువురు ఎస్‌జీటీలు 1998లో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలుగా పదోన్నతులు పొందారని, మళ్లీ 2001,2002 సంవత్సరాల్లో ఎస్‌జీటీ నుంచే స్కూల్ అసిస్టెంట్లుగా కూడా పదోన్నతులు పొందారన్నారు. కనుక ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పదవీకాలాన్ని సీనియార్టీ లిస్టులో నమోదు చేయకుండా కేవలం స్కూల్ అసిస్టెంట్ కాలాన్ని మాత్రమే పరిగణనలోనికి తీసుకొని గ్రేడ్ 2 హెచ్ఎం పదోన్నతులు ఇవ్వాలని కోరారు.

# మృగాడు దొరికాడు

**ఒంగోలు క్రైం :** ఐదేళ్ల చిన్నారి దుగ్గినేటి సియోను కుమారి కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసును పోలీసులు ఛేధించారు. చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన కేసులో నిందితుడు రావూరి పెద్ద పేరయ్యను గుంటూరు జిల్లా పొన్నూరు రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఒంగోలు ఎస్పీ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఎస్పీ బి.సత్య ఏసుబాబు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

నెల్లూరు జిల్లా రాపూరు గ్రామానికి చెందిన దుగ్గినేని బ్రహ్మయ్య పెద్ద చెర్లోపల్లి మండలం కోదండరామాపురం గ్రామంలోని వేమూరి మాల్యాద్రికి చెందిన బత్తాయి తోటలో కాపలా ఉంటున్నాడు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సత్య ఏసుబాబు, వృత్తంలో నిందితుడు పెద పేరయ్య

గత నెల 20వ తేదీన తన ఐదేళ్ల కుమార్తె సియోను కుమారికి కడుపునొప్పిగా ఉన్నందున డాక్టర్‌కు చూపించేందుకు పెద్ద ఇర్లపాడుకు తీసుకొచ్చాడు. అక్కడ ఒక అపరిచతుడు బ్రహ్మయ్యను పరిచయం చేసుకున్నాడు. కొంతసేపటి తర్వాత బ్రహ్మయ్యకు రూ.200 ఇచ్చి మద్యం తెమ్మని చెప్పి పంపంచాడు. మద్యం షాపుకు వెళుతూ బ్రహ్మయ్య తన సెల్‌ఫోన్‌ను, సియోను కుమారిని అపరిచిత వ్యక్తికి అప్పగించి వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి అపరిచిత వ్యక్తితోపాటు కుమార్తె ఆచూకీ కూడా లేకపోవడంతో బ్రహ్మయ్య పెద్ద చెర్లోపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

### మృతదేహాన్ని గుర్తించిన పశువుల కాపరులు..

కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు జూలై 22న పశువుల కాపరి ఓంకార రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు పెద్ద ఇర్లపాడు గ్రామానికి చెందిన నీరులేని చెరువులో కంపచెట్ల మధ్య సియోను మృతదేహాన్ని గుర్తించారు. అపరిచితుడు అత్యంత పాశవికంగా, అమానుషంగా చిన్నారిని అత్యాచారం చేసి, ఆ తరువాత హత్య చేశాడని, ఆమె వద్ద ఉన్న ఆభరణాలను దోచుకు పోయాడని పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

పోలీసుల దర్యాప్తులో నిందితుడు పొన్నలూరు మండలం శింగరబొట్లపాలెంకు చెందిన రావూరి పెద్ద పేరయ్య అలియాస్ పెద్దోడు, శ్రీను, బ్రహ్మయ్య, పోట్లూరి మహేష్‌గా గుర్తించామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా పొన్నూరు రైల్వే ట్రాక్ ఓవర్ బ్రిడ్జి కింద నివాసం ఉంటున్నాడు. నిందితుడిని పట్టుకోవటంలో కందుకూరు డీఎస్పీ కె.ప్రకాశరావు బృందం, సీపీఎస్ పోలీసులు శ్రమించారన్నారు.

### నిందితునిది నేర చరిత్రే....

చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన అనంతరం చిన్నారి వద్ద ఉన్న వెండి, బంగారు ఆభరణాలు పేరయ్య అపహరించుకుపోయాడు. ఆ తరువాత బ్రహ్మయ్య నిందితుని ఫొటో చూసి గుర్తుపట్టటంతో పోలీసులు వేట ప్రారంభించాయి. నిందితుడు పెళ్లి చేసుకున్నప్పటికీ భార్యతో కలిసి ఉండటం లేదు. అతడికి ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడం, ఆధారాలు లభించక పోవటంతో అతనిని పట్టుకోవటం కష్టంగా మారిందని ఎస్పీ పేర్కొన్నారు.

### వివిధ జిల్లాల్లో దొంగతనాలు...

☛ నిందితుడు గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం వింజనంపాటు గ్రామంలో పశువుల వైద్యశాల సమీపంలో నివాసం ఉంటున్నాడు. ఆయాప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడ్డాడు.

☛ సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామంలోని పూజారి కిటికీ పగలగొట్టి అమ్మవారి ఆభరణాలు అపహరించుకుపోయాడు. మొత్తం 21 దొంగతనాలు చేశాడు. – ఒంగోలులోని జిల్లా జైలులో 2014 అక్టోబర్ 22 నుంచి 2016 జనవరి 19 వరకు, – ఖమ్మం జిల్లా సత్తుపల్లి జైలులో 2016 అక్టోబర్ 1 నుంచి 2017 మార్చి 14 వరకు జైలు జీవితం గడిపాడు. పోలీసులుకు దొరకకుండా ఉండేందుకు సెల్‌ఫోన్ వాడటం మానుకున్నాడని ఎస్పీ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్పీతో పాటు ఎస్‌బీ డీఎస్పీ ఉప్పుటూరి నాగరాజు, కందుకూరు డీఎస్పీ కె.ప్రకాశరావుతోపాటు ఇతర పోలీస్ అధికారులు. కేసును చేధించిన కందుకూరు డీఎస్పీ కె.ప్రకాశరావు, కనిగిరి సీఐ ఎం.సుబ్బారావు, కందుకూరు టౌన్ ఎస్సై టి.శ్రీరామ్, పెద్ద చెర్లోపల్లి ఎస్సై డి.రామకృష్ణ, పామూరు ఎస్సై వి.సాంబశివయ్య, సీసీఎస్ ఏఎస్సై వెంకటేశ్వరరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఐటీ కోర్ టీం రవి, రాజు, శంకర్‌తో పాటు ఎస్పీ పలువురిని ప్రత్యేకంగా అభినందించారు. వీళ్లందరికీ నగదు ప్రోత్సాహకాలను అందించారు.



# రెన్యువల్ ఉత్తర్వులపై హర్షం

**ఒంగోలు:** కాంట్రాక్టు లెక్చరర్లను రెన్యువల్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం పట్ల ప్రభుత్వ కాలేజీల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం ప్రతినిధులు కుమ్మరికుంట సురేష్‌బాబు, కార్యదర్శి వై.జాన్ బాబు, టి.వాసుబాబు , సుంకరి కృష్ణయ్య , పి.మాధవరావు, ఆర్‌సీహెచ్.రంగయ్య, బీవీ కాశీరత్నం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల కాంట్రాక్టు లెక్చరర్లు ఈ ఉత్తర్వులకోసం ఎదురు చూస్తుండగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ జీఓ ఆర్‌టీ నంబర్ 162 ద్వారా బుధవారం ఉత్తర్వులు జారీచేశారన్నారు. ఈ ఉత్తర్వుల ప్రాతిపదికగా ఇంటర్‌మీడియెట్ విద్యాకమిషనర్ మార్గదర్శకాలను రూపొందించి తుది మార్గదర్శక ఉత్తర్వుల్లో 50 శాతం వేతన హెచ్చింపును కూడా చేర్పించాల్సి ఉందన్నారు. రెన్యువల్ ఉత్తర్వులకోసం కొంత కాలంగా విశేషంగా కృషి చేసిన కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రతినిధులు బీజే గాంధీ, శ్రీనివాస యాదవ్, శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం, బొడ్డు నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు ప్రకటించారు.

# జెన్‌కో భూముల సేకరణ ఉపసంహరణ

– ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**ఒంగోలు టౌన్ :** నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామంలో ఏపీ జెన్‌కో భూములు సేకరిస్తూ జారీచేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఉపసంహరించుకొంది. అక్కడ థర్మల్‌పవర్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ గ్రామస్తులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. ప్రాజెక్టును ఏర్పాటును ఉపసంహరించుకునేవరకు ఆందోళనలు కొనసాగిస్తామంటూ హెచ్చరికలు చేశారు. గ్రామస్తుల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం వెనుకడుగు వేసింది. ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ నుంచి జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్‌కు బుధవారం ఉత్తర్వులు అందాయి. జిల్లా కలెక్టర్ పంపిన వివరాలు సమగ్రంగా పరిశీలించిన మీదట కనపర్తిలో థర్మల్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి జారీచేసిన భూసేకరణ ఉత్తర్వులు వెనక్కు తీసుకున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ విషయమై తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు సూచించారు.

# ట్రావెల్స్ బస్సులో మంటలు

- అప్రమత్తమై బయటకొచ్చిన ప్రయాణికులు
- 44 మంది ప్రయాణికుల సురక్షితం
- క్షణాల్లో బూడిదైన బస్సు
- త్రుటిలో తప్పిన ప్రమాదం
- ఒంగోలు–నంద్యాల రోడ్డులో ఘటన..


దగ్ధమవుతున్న మేఘన ట్రావెల్స్ బస్సు


మంటలార్పుతున్న అగ్ని మాపక సిబ్బంది

కొనకనమిట్ల/హనుమంతునిపాడు : కడప నుంచి విజయవాడకు 43 మంది ప్రయాణికులతో బయల్దేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఉన్నట్టుండి మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన ప్రయాణికులు, డ్రైవర్ పరుగున కిందకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటన ఒంగోలు–నంద్యాల రహదారి తాడివారిపల్లి ఘాట్‌కు సమీపంలో మహమ్మదాపురం స్టేజీ వద్ద బుధవారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో జరిగింది. బస్సు డ్రైవర్ ఎస్.కేశవ కథనం ప్రకారం.. ఏపీ 29 టీబీ 0306 నంబర్‌తో మేఘన ట్రావెల్స్‌కు చెందిన ఏసీ బస్సు మంగళవారం రాత్రి 9.40 గంటలకు కడప నుంచి 43 మంది ప్రయాణికులతో విజయవాడ బయల్దేరింది. సుమారు 2 గంటల సమయంలో బస్సు తాడివారిపల్లి ఘాట్ దిగి మహమ్మదాపురం స్టేజీ వద్దకు వచ్చే సరికి ఇంజిన్ నుంచి పొగతో కూడిన వాసన వచ్చింది. గమనించిన డ్రైవర్ కేశవ బస్సును రోడ్డు మార్జిన్‌లో ఆపాడు. కిందకు దిగి చూడగా అప్పటికే బస్సు ముందు భాగంలో మంటలు వచ్చి పొగలు కమ్ముకున్నాయి. భయాందోళన చెందిన ప్రయాణికులు డ్రైవర్ కేకలతో కిందకు దిగారు. ఆ వెంటనే బస్సు మంటల్లో చిక్కుకుంది. ప్రయాణికుల బ్యాగులు, ఇతర వస్తువులు కాలి బూడిదయ్యాయి.


దగ్ధమైన బస్సు

**ఊపిరి పీల్చుకున్న స్థానికులు**

కొద్ది సేపటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. టైర్లు పేలిపోయాయి. సమాచారం అందుకున్న దర్శి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలు ఆర్పేశారు. పొదిలి సీఐ శ్రీనివాసరావు, హనుమంతునిపాడు ఎస్‌ఐ హరిబాబు, కొనకనమిట్ల ఏఎస్‌ఐ అల్లాభక్షులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును ప్రయాణికులు, డ్రైవర్‌ను అడిగి తెలుసుకున్నారు. విషయం తెలిసి పక్క గ్రామాలైన మహ్మదాపురం, వేములపాడు, గొట్లగట్టు గ్రామాల నుంచి పలువురు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రయాణికులకు ప్రమాదం తప్పడంతో అక్కడికొచ్చిన వారు ఊపిరి పీల్చుకున్నారు.

**సుమోల్లో ప్రయాణికల తరలింపు**

బస్సు యజమాని వచ్చి బేస్తవారిపేట నుంచి సుమోలు రప్పించారు. సురక్షితంగా బయటపడిన ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు. విజయవాడ, కడప వెళ్లే వారిని సుమోల్లో తరలించారు. డ్రైవర్ కేశవ అప్రమత్తం కావడం వల్లే ప్రమాదం నుంచి సురక్షితంగా బయట పడ్డామని ప్రయాణికులు పసులేటి రామలక్షమ్మ, శైలజ,చప్పిడి కవిత తెలిపారు. భయంతో లగేజీలు వదిలి బస్సు దిగామని చెప్పారు. రామలక్షమ్మకు చెందిన 3 తులాల బంగారు చైను, రూ.20 వేల నగదు, శైలజకు చెందిన లాప్‌ట్యాబ్ కాలి బూడిదయ్యాయి. ప్రయాణికులను దించే సమయంలో క్యాబిన్‌లో ఉన్న తన లైసెన్స్, రూ.7 వేల నగదు కాలి బూడిదయ్యాయని డ్రైవర్ కేశవ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల లగేజీతో పాటు 7 ఎల్‌సీడీ టీవీలు కాలిపోయాయని చెప్పాడు.


సుమోలో గమ్యస్థానాలకు వెళ్తున్న ప్రయాణికులు


ప్రయాణికులతో మాట్లాడుతున్న సీఐ

## యువకుడి అనుమానాస్పద మృతి

*– మృతుడిది కర్నూలు*


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ శ్రీకాంత్

**మార్కాపురం :** పట్టణంలోని నాగులవరం రోడ్డు రాజ్యలక్ష్మి నగర్‌లో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పట్టణ ఎస్‌ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం.. కర్నూలులోని గుంతనాల ఎస్సీ కాలనీలో నివాసం ఉండే ముండ్లపాటి వెంకట సుబ్బయ్య(27) నాలుగేళ్ల నుంచి మార్కాపురం పట్టణానికి వచ్చి దుస్తుల వ్యాపారం చేస్తూ రాజ్యలక్ష్మి నగర్‌లో ఆదిలక్ష్మి అనే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. మంగళవారం రాత్రి సమయంలో ఆకస్మికంగా తన ఇంట్లోనే వెంకట సుబ్బయ్య కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. ఆ వెంటనే ఆదిలక్ష్మి అక్కడి నుంచి పరారైంది. బుధవారం ఉదయం చుట్టు పక్కల వారు గమనించి వీఆర్వో గాలీబ్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ శ్రీకాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## బావిలో జారిపడి వ్యక్తి దుర్మరణం

**ముండ్లమూరు :** బావిలో జారిపడి వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన మండలంలోని వేములలో బుధవారం వెలుగు చూసింది. వివరాలు.. గ్రామానికి చెందిన భూమా ఏడుకొండలురెడ్డి (45) పొలం పనుల కోసం గ్రామానికి సమీపంలోని బావి వద్దకు వెళ్లాడు. అక్కడ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందాడు. పొలం వెళ్లిన ఏడుకొండలురెడ్డి ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లి పరిశీలించగా శవమై కనిపించాడు. కుటుంబ సభ్యులు, బంధువులు భోరున విలపించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## వ్యాపారిపై దాడి కేసులో నిందితుడి అరెస్టు

**చీరాల రూరల్ :** కూరగాయల వ్యాపారి సత్యనారాయణపై దాడి చేసి అతని వద్ద రూ.4,500 నగదు దోచుకున్న కేసులో నిందితుడు కొత్తపాలేనికి చెందిన కె.వంశీకృష్ణరెడ్డిని బుధవారం అరెస్టు చేసినట్లు ఒన్‌టౌన్ సీఐ వి.సూర్యనారాయణ తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు. ఇదే కేసులో ఇద్దరు నిందితులను ఇటీవలే అరెస్టు చేసినట్లు సీఐ వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

*– మరొకరికి తీవ్ర గాయాలు*


కాశీవిశ్వేశ్వరరెడ్డి మృతదేహం


గాయపడిన ఇమ్మానియేలు

**ముండ్లమూరు :** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మండలంలోని పులిపాడు వద్ద బుధవారం జరిగింది. వివరాలు.. పసుపుగల్లు ఎస్సీ కాలనీకి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై దర్శి వెళ్లారు. పనులు ముగించుకొని తిరిగి ఇంటికి బయల్దేరారు.

మార్గమధ్యంలో పులిపాడు చెరువు వద్ద పులిపాడు నుంచి దర్శి వెళ్తున్న గుంటక కాశీవిశ్వేశ్వరరెడ్డి (కాశిరెడ్డి) (21)డి ఢీకొట్టగా అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పసుపుగల్లు గ్రామానికి చెందిన ఇమ్మానియేలుకు తీవ్ర గాయాలు కావడంతో మిగిలిన ఇద్దరు చికిత్స కోసం అతడిని ఒంగోలు తరలించారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

*– రూ.2 లక్షల విలువైన సొత్తు అపహరణ*


దొంగలు వెళ్లిన కిటికీ ఇదే..

**అద్దంకి :** తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఈ సంఘటన పట్టణంలోని కాకానిపాలెంలో బుధవారం ఉదయం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. కాకాని పాలెంలో నివాసం ఉంటున్న గోరంట్ల శ్రీనివాసరావు తన కుటుంబ సభ్యులతో కలిసి వారం క్రితం హైదరాబాద్‌లో ఉన్న కుమార్తె ఇంటికి వెళ్లాడు. బుధవారం ఉదయం తిరిగి ఇంటికిరాగా తలుపు తెరిచి ఉంది. అనుమానం వచ్చి లోపలకు వెళ్లి చూడగా బెడ్‌రూమ్ తలుపులు పగులగొట్టి ఉండటం.. బీరువా తలుపులు తీసి ఉండటంతో ఇంట్లో దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ సుబ్బరాజు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. దొంగలు కిటికీకి బిగించిన మెస్‌ను తొలగించి దాని నుంచి లోపలికి ప్రవేశించారు. బెడ్‌రూమ్ తలుపులు, బీరువా తాళం పగులగొట్టి అందులో మూడు సవర్ల బంగారం, కిలోన్నర వెండి, రూ.15 వేల నగదు మొత్తం రూ.2 లక్షల విలువైన సొత్తు చోరీ చేశారు.


వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీమ్

**ఆధారాలు సేకరించిన క్లూస్ టీమ్**

చోరీకి గురైన గృహాన్ని క్లూస్ టీమ్ పరిశీలించి ఆధారాలు సేకరించింది. తాళం వేసి ఊరికి వెళ్తుంటే పోలీసులుకు సమాచారం ఇవ్వాలని చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఎస్‌ఐ సుబ్బరాజు అసహనం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇస్తే ఆ ఇళ్లపై నిఘా ఉంచుతామని ఆయన చెప్పారు.



# my సెల్ఫీ గణేశ..!

గణేశ్ నవరాత్రి ఉత్సవాలతో ఊరూవాడ హోరెత్తుతోంది. వినాయకునికి భక్తితో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. చాలా ప్రదేశాల్లో విగ్రహాలు ఇప్పటికే నిమజ్జనానికి తరలి వెళ్లాయి. పలు చోట్ల ఔత్సాహికులు తాము కొలిచిన విగ్రహాలతో ఫొటోలు దిగి 'సాక్షి' నిర్వహిస్తున్న 'సెల్ఫీ విత్ గణేశ'కు పంపిస్తున్నారు. చివరి రోజు బుధవారం పంపిన చిత్రాల్లో కొన్ని..

- సాక్షి, ఒంగోలు



జి.ఎస్.నాగేంద్ర, మార్కాపురం



గరటయ్య కాలనీ యూత్, వలపర్ల, మార్టూరు మండలం




సుచి, ఆశా, ఒంగోలు



చందు, అయ్యప్ప, బ్రహ్మి, రెడ్డి హాస్టల్, ఒంగోలు



పృథ్వీ, గోపి, ధారావారిపేట, ఒంగోలు



కరేష్ జాదవ్, అద్దంకి



గద్దలగుంట రామాలయం, ఒంగోలు



గణేశునికి బాలుడి పూజ



సత్యసాయి, వేములకోట మార్కాపురం



అన్నమయ్య, నాగేశ్వరరావు, వలపర్ల, మార్టూరు మండలం



అఖిల్ అండ్ ఫ్రెండ్స్, గద్దల గుంట, ఒంగోలు



పవన్ అశ్విన్, చీమకుర్తి





శాన్వీ రెడ్డి, విరాట్ నగర్, ఒంగోలు



సునీల్‌కుమార్, చీరాల



భరత్, పార్థు, ఈపూరుపాలెం



హరిప్రసాద్, శ్యామ్, శివాజి, కరేడు



దేవర్ష్, చేతన్, కరేడు



సామాన్య, ఎం.ఎం.రోడ్, ఒంగోలు



ఎస్.కె.ఫరీద్‌వలి, సంతపేట, ఒంగోలు



రాము, దరిమడుగు



ఎ.సుబ్బారావు, పాకల



# బండి తీయాలంటే.. భయపడాలంతే!



- కొత్త మోటారు వాహన చట్టం అమలైతే చుక్కలే
- నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా
- ట్రాఫిక్ విధులూ చేయాలి

సాక్షి, ఒంగోలు :

ఇంటిలో వాహనం ఉన్న తల్లిదండ్రులు బండి తాళాలు పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాల్సిందే. మైనార్టీ తీరని పిల్లలకు వాహనాలు ఇచ్చి పంపారో ఇక మీరు బుక్కవ్వాల్సిందే. రూ.వేలల్లో జరిమానాలు వేసేందుకు కొత్త చట్టం త్వరలో రానుంది. ఇక మందుబాబులైతే మద్యం తాగి డ్రైవింగ్ చేసినా, లైసెన్సులు లేకుండా పోలీసులకు చిక్కినా వారు వేసే ఫైన్లకు మత్తు దిగి పోతుంది. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేయనుంది. నూతన చట్టం ద్వారా రోడ్డు ప్రమాదాల బాధిత కుటుంబాలకు ఊరట కలిగించే విషయం ఏంటంటే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం రూ.25వేల నుంచి రూ.2లక్షలకు పెరగనుంది. రహదారి నిబంధనల్ని ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాల్ని నడుపుతున్న కారణంగా జరిగే ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను అంధకారంలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా కేంద్రం కొత్త చట్టం తేవాలని ఇది వరకే సంకల్పించింది. అంతర్జాతీయ ప్రమాణాల మేరకు 2020 నాటికి దేశంలో 50శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించే ప్రణాళికతో దీన్ని రూపొందించారు. ఇప్పటికే లోక్‌సభలో ఈ బిల్లుకు ఆమోదం లభించగా మరికొద్ది రోజుల్లో రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. ఇక్కడ కూడా ఆమోదం లభిస్తే ఉల్లంఘనలపై భారీగా జరిమానాలు, శిక్షలు అమలుకానున్నాయి.

## గుడ్ సమారిటన్‌కు పారితోషికం

ఇన్నాళ్లు రోడ్డు ప్రమాద బాధితులకు సాయం అందిస్తే కేసులో సాక్ష్యం పేరిట పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కొత్త చట్టం అమల్లోకి వస్తే ఆ భయం ఉండదు. సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన వారికి కేసులతో సంబంధం లేకుండా చూస్తారు. తాను ఎవరనేది పోలీసులకు లేదా వైద్య సిబ్బందికి వెళ్లడించడంగుడ్ సమారిటన్ ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. దీంతో వారికి తగిన పారితోషికం కూడా అందిస్తారు. తయారీదారులకు వాతవాహన ఇంజిన్ ఇతర విడి భాగాల తయారీలో నిర్ణీత ప్రమాణాలను పాటించని తయారీ దారులను ప్రభుత్వం రీకాల్ చేయనుంది. వారిపై రూ.500 కోట్ల జరిమానా విధించేందుకు చూస్తోంది.

### మైనర్లకు వాహనం ఇచ్చారో..

డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా అర్హత లేని బాలల చేతికి వాహనం ఇస్తే కొత్త చిక్కులు కొని తెచ్చుకున్నట్టే. ఒకవేళ బాలలు వాహనం నడుపుతూ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే యజమానికి శిక్ష తప్పదు. అలాంటి సమయాల్లో తమకు తెలియకుండానే వాహనం తీసుకెళ్లారో రుజువు చేసుకోవాల్సిన బాధ్యత యజమానిదే. అప్పుడు ఘటనకు బాధ్యుడైన బాలల్ని జస్టిస్ జువైనెల్ చట్టం కింద శిక్షిస్తారు.

## బాధిత కుటుంబాలకు ఊరట

రోడ్డు ప్రమాద మరణాల్లో బాధిత కుటుంబానికి ప్రభుత్వం రానున్న రోజుల్లో రూ.2లక్షల నష్టపరిహారం అందించనుంది. ఇదివరకూ కేవలం రూ.25వేలు మాత్రమే ఇచ్చేవారు. ప్రతి ప్రమాదంలో బాధితులకు ఆసరాగా నిలిచేందుకు మోటారు వాహనాల ప్రమాద నిధిని ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేక అవసరాలు గల వాహన దారులు వారికి అనువుగా వాహనాలను మార్చుకునే వీలు కల్పించనున్నారు. ప్రమాదాలకు రోడ్డు డిజైన్ల లోపాలు కారణమైతే సంబంధిత కాంట్రాక్టర్, దానికి సంబంధించిన కన్సల్టెంట్లు బాధ్యత వహించాల్సిందే. ప్రమాద బాధితులకు గరిష్టంగా ఆరు నెలల్లోపే థర్డ్ పార్టీ బీమా లభించాల్సిన సొమ్ముపై గరిష్ఠ మొత్తాన్ని కూడా ఎత్తివేయనున్నారు.

## జరిమానా

మద్యం తాగి వాహనాలు నడిపితే వారి మత్తు దిగడంతో పాటు ఇతర ఉల్లంఘనలకు పాల్పడినా వారికి దిమ్మ తిరగనుంది. తాజా చట్టం ప్రకారం ఇక ముందు భారీ జరిమానాలతో వాత పెట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న రూ.2వేల జరిమానా రూ.10వేలకు పెరగనుంది.

- నిర్లక్ష్యంగా వాహనం నడిపే వారికి ప్రస్తుతం విధిస్తున్న రూ.1000 ఇకపై రూ.5000 కానుంది.
- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.500 జరిమానా విధిస్తున్నారు. ఇకపై దీనికి రూ.5000 వరకు వడ్డన తప్పదు. అతివేగంగా నడిపే వాహనదారులకు రూ.400 వేసే అపరాధ రుసుం భవిష్యత్‌లో రూ.2000కు పెరగనుంది.
- సీటు బెల్టు లేకుండా వాహనం నడిపితే వేసే జరిమనా రూ. 100 నుంచి రూ.వేయికి పెరగనుంది. వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడితే రూ.5 వేలు జరిమానా విధించనున్నారు.



## భక్తులందు నందనవనం శ్రీకాంత్ వేరయా!!

**ఒంగోలు కల్చరల్ :** బంకమట్టితో 15 ఏళ్లుగా వినాయక ప్రతిమ తయారు చేసి పూజలు నిర్వహిస్తూ భక్తిలో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఓ యువకుడు. విగ్రహం తయారీలో, అలంకరణలో తనదైన శైలిని ప్రదర్శిస్తున్నాడు. ఒంగోలులోని విన్నకోటవారి వీధికి చెందిన నందనవనం శ్రీకాంత్ స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ చదువుతున్నాడు. కొత్తపల్లి శేషయ్య అనే ఆయన ఇటుక రాయిపై బంకమట్టితో చిన్నచిన్న వినాయకులను తయారు చేయడం బాల్యం నుంచి గమనించిన శ్రీకాంత్.. స్వయంగా బంకమట్టి వినాయక విగ్రహం తయారీకి పూనుకున్నాడు. ఏటా వినాయక విగ్రహం తయారీలో వైవిధ్యం చూపిస్తూ ప్రత్యేకత చాటుతున్నాడు. వినాయక విగ్రహానికి అవసరమైన బంకమట్టిని ముక్తినూతలపాడు చెరువు నుంచి సేకరిస్తున్నాడు. అలంకరణ ఆభరణాలను కూడా ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నాడు. ఈ కృషిలో శ్రీకాంత్‌కు తన అక్క చీమలమర్రి లక్ష్మీకల్యాణి, శివదేవుని అజయ్, పిల్లుట్ల అవినాష్ , మన్నం తేజతోపాటు తల్లిదండ్రులు నందనవనం నాగేశ్వరరావు, హనుమాయమ్మ, టంగుటూరి అనసూయమ్మ అండగా నిలుస్తున్నారు. శ్రీకాంత్ రూపొందించిన బంకమట్టి వినాయక ప్రతిమను చూసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో వస్తున్నారు.

### నిమజ్జనం ఇంట్లోనే..

వినాయక ప్రతిమను నిమజ్జనం చేసేందుకు ఇంట్లోనే ఒక ప్రత్యేక తొట్టి ఏర్పాటు చేశారు. తొట్టిలో నీటిని పోసి నిమజ్జనం చేస్తారు. అనంతరం బంకమట్టిని కొంత పెరటి చెట్లకు వేసి మిగిలింది గుండ్లకమ్మ నదిలో కలుపుతారు. ఇలా ఏటా క్రమం తప్పకుండా చేస్తున్నారు. గురువారం బంకమట్టి వినాయకునికి నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ 'సాక్షి'కి తెలిపారు.

మట్టి గణపతి ప్రతిమతో శ్రీకాంత్ కుటుంబ సభ్యులు



సుమలత, చీరాల

## స్వదేశీ వాలా!

1983 నుంచి దేశీయ నాణేలు సేకరిస్తున్న మర్లపాడువాసి



వివిధ రకాల నాణేలు

**మర్లపాడు(టంగుటూరు):** పురాతన నాణేలను సేకరించడం చాలామందికి హాబీ. ఆ పాత మధురాలను జ్ఞప్తికి తెచ్చి.. వాటిని పదిమందికీ పంచడమే వారి ఉద్దేశం. అయితే టంగుటూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పసుమర్తి సురేష్ నేటి తరంలో నాణేలు సేకరించే పనిలో పడ్డారు. అంటే శతాబ్దాల నాటివి కాకుండా.. ముందు తరాలవారికి ఇప్పటి గుర్తులు పంచేలా 1983 నుంచి నాణేల సేకరణ ప్రారంభించారు. ఇలాంటివి దాదాపు 300 పైగా ఇతని వద్ద ఉన్నాయి. మహాత్మాగాంధీ, నేతాజీ, సర్దార్ వలభాయ్‌పటేల్, చాచా నెహ్రూ, లోక్ నాయక్ జయప్రకాశ్‌నాయక్, బాబూ జగ్జీవన్‌రామ్, భగత్ సింగ్, రాణా ప్రతాప్‌సింగ్, దాదాబాయ్ నౌరొజీ, శ్యాంప్రసాద్ ముఖర్జీ, రవీంద్రనాథ్ ఠాగూర్, ఛత్రపతి శివాజీ, లూయిస్ బ్రెయిలీ, బీఆర్ అంబేడ్కర్, చిత్తరంజన్‌దాస్, బాలగంగాధర్ తిలక్, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, కామరాజ్ నాడార్, సెయింట్ తుకారాం, నారాయణ గురు దేవ్ వంటి మహనీయుల రూపాలు వివిధ నాణేలపై ముద్రించి ఉన్నాయి. పనిలో పనిగా జార్జి ఆరవరాజు(1047), జార్జికింగ్ ఎంపరర్(1947) అబ్రహాంలింకన్ (1960) వంటి నేతలు ఉన్నా నాణేలు, ఆఫ్ఘనిస్థాన్, సిరియా, సెంట్ తదితర విదేశీ నాణాలు కూడా సంపాదించగలిగారు.' నేను పేద కుటుంబానికి చెందినవాడిని. అయినా భవిష్యత్ తరాలకు దేశ నాయకులు గొప్పతనం తెలియజేసి వారిలో జాతీయ భావం కలుగజేయటం కోసం కష్టమైనా నాణేలు సేకరిస్తున్నాను' అని చెప్పారు. ఈయన దగ్గర మరో విశేష లక్షణం ఉంది. తనకు దొరికిన వివిధ రకాల కర్ర ముక్కలను చేతి కర్రలుగా రూపొందించి గ్రామంలోని వృద్ధులకు అందిస్తూ వారికి ఊతమిస్తున్నారు.



తయారు చేసిన చేతి కర్రలు.. సేకరించిన నాణేలతో పసుమర్తి సురేష్

# ప్రతి ఒక్కరూ ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

- సమాచారం హక్కు చట్టం ఆయుధం లాంటిది
- అవినీతిని ప్రోత్సహిస్తే స్వాతంత్ర్యాన్ని కోల్పోయినట్లే
- కేంద్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు



హాజరైన ప్రజలు




మాట్లాడుతున్న కమిషనర్ శ్రీధర్ ఆచార్యులు

ఒంగోలు క్రైం:

'ప్రశ్నించేతత్వం ప్రతి ఒక్కరిలో పెరగాలి, అక్రమాలను ధైర్యంగా నిలదీయాలి. అప్పుడే సమాజం మంచినడతతో ముందుకు సాగుతుంది' అని కేంద్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు అన్నారు. ఏకలవ్య ఫౌండేషన్, విశ్వయువక్ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యాంగం, సమాచార హక్కు చట్టంపై బుధవారం ప్రాథమిక శిక్షణ తరగతులు ప్రారంభించారు. స్థానిక సంతపేటలోని ఆచార్య రంగాభవన్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతగా ఉన్నప్పుడే మెరుగైన సమాజం సాధ్యమన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఒక ఆయుధంలా తయారు చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. అవినీతిని అరికట్టాలన్నా, నిర్మూలించాలన్నా సమాచారాన్ని ఒక హక్కుగా భావించి అడిగినప్పుడే ముందు తరాలకు మేలు చేకూరుతుందన్నారు. ప్రకాశం జిల్లా నుంచి గొప్ప వ్యక్తులు సమాజానికి ఎంతో మేలు చేశారన్నారు. బ్రిటీష్ పాలకుల తుపాకీ గుండుకు గుండెను ఎదురు పెట్టడమే కాకుండా చెన్నైలో న్యాయవాదిగా పనిచేస్తూ అప్పట్లో జడ్జిలు చేసిన తప్పులను ఎత్తి చూపిన గొప్ప న్యాయవాది ప్రకాశం అని కీర్తించారు.

**దేరా బాబాను జైలుకు పంపింది ఇద్దరు అమ్మాయిలే..**

డేరా బాబా గుర్మీర్ రామ్ రహీమ్ సింగ్ అయిదారు రాష్ట్రాలను తన గుప్పిట్లో పెట్టుకున్నాడు. రాజకీయ నాయకులు, అధికారంలో ఉన్న వారు ఆయన కాళ్లకు మొక్కిన వారే, కానీ ఆయన చేసిన తప్పులను ఎత్తిచూపి, నిర్భయంగా బయటపెట్టిన వారు కేవలం ఇద్దరే ఇద్దరు అమ్మాయిలే నన్నారు. బాబాకు కోట్లలో అనుచరులు ఉన్నా..ఆ ఇద్దరి అమ్మాయి వల్లే నేడు జైలు ఊచలు లెక్కపెడుతున్నాడన్నారు. ప్రతి ఒక్కరిలోనూ ఆ తెగువ కావాలన్నారు. దానికి సమాచార హక్కు చట్టాన్ని అండగా చేసుకోవాలని సూచించారు.

న్యాయ పరిరక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడా లోకేష్ మాట్లాడుతూ జడ్జిలు కూడా ప్రజా సేవకులే, అందుకే న్యాయవ్యవస్థలో పెరిగిపోతున్న అవినీతిని బయటకు తీసేందుకు సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించాలని పిలుపునిచ్చారు. న్యాయవ్యవస్థ ప్రక్షాళన కోసం ప్రతి పౌరుడు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నటుకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ఎలా బలోపేతం చేయాలో శిక్షణ తరగతుల్లో బోధిస్తామన్నారు. న్యాయమూర్తులు, సామాజిక వేత్తలు పాల్గొన్నారు.

# అకడమిక్ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ

**ఒంగోలు:** అకడమిక్ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గుంటూరు ఆర్‌జేడీ శ్రీనివాసరెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి, ఉప విద్యాశాఖాధికారులకు సూచించారు. స్థానిక డీఈఓ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసేందుకు వచ్చిన ఆయన కొద్దిసేపు విద్యాశాఖాధికారులు, కార్యాలయ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండల విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారి ఇక నుంచి రోజుకు రెండు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ఇటీవల ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ సందర్భంగా బోధన కుంటుపడిందన్నారు. ఈ నేపథ్యంలో అదనపు సమయం, అదనపు తరగతులు నిర్వహించి సిలబస్ పూర్తి చేయాలన్నారు. వందశాతం బయోమెట్రిక్ హాజరు నమోదుకావాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులు సకాలంలో పాఠశాలకు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలోనే సమ్మేటివ్ –1 పరీక్షలు జరగనున్నందున ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులు సాధించేలా వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం వందశాతం నమోదుకు కృషి చేయడంతో పాటు మధ్యాహ్న భోజనం తనిఖీ అధికారి తప్పకుండా ఏదో ఒక పాఠశాలలో భోజనం చేయాలన్నారు.

**బదిలీల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి..**

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో పలు అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ నిర్వహించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దిరాల మాధవరావు ఆర్‌జేడీ శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఆర్‌జేడీని కలిసిన వారిలో బీటీఏ గౌరవాధ్యక్షుడు మోహన్‌రావు, జిల్లా శాఖ కార్యదర్శి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# రేపటి నుంచి 'సంకల్ప మానిటరింగ్'

- రెండు నెలలల్లో 504 పాఠశాలలను సందర్శించనున్న బృందాలు
- ఎస్‌ఎస్‌ఏ పీఓ ఎంవీ సుధాకర్ వెల్లడి

**ఒంగోలు:** సర్వశిక్షా అభియాన్ సంకల్ప మానిటరింగ్ కార్యక్రమాన్ని జిల్లాలో వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవీ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 31వ తేదీ వరకు ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు జిల్లాలో మూడు బృందాలను నియమించామన్నారు. ప్రతి బృందంలో మూడు గ్రూపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక బృందానికి ఎంఎంఓ, రెండో బృందానికి ఏఎల్ఎస్ఓ, మూడో బృందానికి సీఎంఓలు నాయకత్వం వహిస్తారన్నారు. సెక్టోరల్ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, డివిజనల్ లెవల్ మానిటరింగ్ సభ్యులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారానికి 9 మండలాల చొప్పున రెండు నెలల్లో 504 పాఠశాలలను పర్యవేక్షించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. బృందాలు మండలాన్ని సందర్శించిన రోజు సాయంత్రం ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాలల పనితీరుపై సమీక్షించాల్సి ఉంటుందన్నారు.

# ఆకుకూరల సాగుకు ఇదే అనుకూలం



- కాకర, బీర మిర్చి పంటలు కూడా వేసుకోవచ్చు
- ఉద్యానవనశాఖ అధికారి హరిప్రసాద్

ఒంగోలు టూటౌన్ :

జిల్లాలో కూరగాయల పంటలు విస్తారంగా సాగుచేస్తున్నారు. వంగ, టమోటా, బీర, కాకరకాయ, సొరకాయ, మిర్చి, పొట్లకాయ, చిక్కుడు, గోరుచిక్కుడు, గోంగూర, పెరుగు తోట కూర వంటివి సాగవుతున్నాయి. కూరగాయలతో పాటు ఆకుకూరల సాగుకు ప్రస్తుత వాతావరణం ఎంతో అనుకూలమని ఉద్యానవనశాఖ అధికారి ఎం.హరిప్రసాద్ సూచించారు. అయితే, పంటల్లో పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని, ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు యాజమాన్య పద్ధతులు చేపడితే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.

### కూరగాయలకు సోకే పురుగులు

బీర, కాకర టమోటాల్లో పురుగుల బెడద ఎక్కువగా కనిపిస్తుంది. శనగపచ్చ పురుగు సోకే అవకాశాలు ఉన్నాయి. ఇవి కూడా లేత ఆకులు, పూమొగ్గలు, పువ్వులు, కాయలపై తెల్లగా, విడి విడిగా ఒక్కొక్క గుడ్లు పెడతాయి. గుడ్ల నుంచి వెలువడిన పిల్లపురుగులు లేత తెలుపు, పసుపు పచ్చకలయిక రంగులో ఉంటాయి. పెరిగిన పురుగులు ముదురు ఆకుపచ్చ లేదా నల్లని రంగులో సన్నటి వెంట్రుకలతో ఉంటాయి. పురుగు కోశస్థ దశ భూమిలోగానీ, పైరు మొదళ్లలో ఉండే చెత్తలోగానీ ఉంటాయి. చిన్న లార్వాలు లేత ఆకులను తింటాయి. పెద్ద లార్వాలు కాయలోపలికి తలను ఉంచి మిగతా శరీరాన్ని బయట ఉంచి తింటాయి. ఈ లక్షణంతో పురుగును సులువుగా గుర్తించవచ్చు.

### ఎర పంట వేయడం...

శనగపచ్చ పురుగు నివారణకు ముందు ఎర పంటలు సాగుచేయాలి. బంతిమొక్కలు 1.16 (ఒక బండి వరుసకు 16 వరుసలు టమోటా మొక్కలు) వేసుకోవాలి. 45 రోజుల బంతినారును, 25 రోజుల టమోటా నారును నాటుకోవాలి. వంగ, బెండలో ధనియాలు, ఉల్లి పంటను అంతరపంటగా సాగుచేస్తే పురుగు ఉధృతి తగ్గుతుంది. ఈ పంటల నుంచి వచ్చే వాసనతో పురుగు ప్రభావం తగ్గుతుంది. ఎకరాకు 4 చొప్పున లింగార్షక బుట్టలు ఏర్పాటు చేయాలి. వివిధ పంటలపై ఆశించి కాయ తొలుచు పురుగులకు లింగార్షక ఎరలు అందుబాటులో ఉన్నాయి.

### పురుగు మందుల పిచికారీ...

పురుగు ఆశించిన కొమ్మలను తీసి నాశనం చేసి ముందు జాగ్రత్త చర్యగా వేప సంబంధ మందును లీటరు నీటికి 5 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలి. పురుగు చిన్నగా ఉన్నప్పుడు 5 శాతం వేప గింజల కషాయం (200 లీటర్ల నీటికి 10 కిలోలు) పిచికారీ చేయాలి.

### లద్దె పురుగు...

పొగాకు లద్దె పురుగు రెక్కల పురుగులు ఆకుల అడుగుభాగంలో కొన్ని వందల గుడ్లను సమానంగా పెట్టి వాటిపై గోధుమ వర్ణం కలిగిన మాకును కప్పుతాయి. గుడ్ల నుంచి వెలువడిన పిల్ల పురుగులు లేత ఆకుపచ్చ రంగులో ఉండి పెరుగుతున్న కొద్దీ ముదురు గోధుమ రంగు, మెడమీద ప్రముఖంగా కనిపించే నల్లని మచ్చలతో శరీరమంతా సన్నటి తెలపసుపురంగు గీతలు కలిగి ఉంటాయి. పిల్ల పురుగులు ఆకులపై ఆకు పచ్చని పదార్థాలను తిన్నందు వలన ఆకులు జల్లెడలవుతాయి. పెరిగిన లార్వాలు మొక్క మొదళ్లలో ఉండి లోనికి చొచ్చుకుపోయి నాశనం చేస్తాయి.

### నివారణ...

పొగాకు లద్దె పురుగు నివారణకు (పురుగు పెద్దదైతే) 5 కిలో తవుడు, 500 గ్రాముల బెల్లం (బెల్లంపాకం), 500 ఎంఎల్ క్లోరిపైరిపాస్‌కు తగినంత నీరు కలిపి ఉండలుగా చేసుకుని సాయంత్రం వేళలో పొలంలో చల్లుకోవాలి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా పులియబెడితే మంచి ఫలితం ఉంటుంది.

### రసాయనాలతో నివారణ...

కాయతొలుచు పురుగుల నివారణకు రసాయన మందులు పిచికారీ చేయవచ్చు. పక్వానికి వచ్చిన వాటిని కోసివేసి మందు పిచికారీ చేయాలి. పిచికారీ చేసిన తర్వాత 10 రోజుల వరకు కాయలు కోత కోయరాదు.

### టమోట...

శనగపచ్చ పురుగు నివారణకు ఎసిఫేట్ ఒక గ్రాము లేదా క్లోర్‌పైరిపాస్ 2 ఎంఎల్, లేదా క్వినాల్‌పాస్ 2 ఎంఎల్ లేదా నో వాల్యూరాన్ 2 ఎంఎల్‌ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పొగాకు లద్దె పురుగు నివారణకు థయోడికార్బ్ ఒక గ్రాము లేదా ఇయామెక్టిన్ బెంజోమేట్ 0.4 గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

### వంగతోటల్లో...

మొవ్వ, కాయతొలుచు పురుగు నివారణకు ప్రొఫినోపాస్ 2 ఎంఎల్, లేదా ఇయామెక్టిన్ బెంజోమిన్ 0.4 గ్రాములు, లేదా కార్బోసల్ఫాన్ 1.5 ఎంఎల్, థయోడికార్బ్ ఒక గ్రామును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

### బెండ తోటలు...

కొమ్మ కాయ తొలుచు పురుగు నివారణకు ఎసిఫేట్ ఒక గ్రాము లేదా క్లోర్‌పైరిపాస్ 2 ఎంఎల్ లేదా క్వినాల్‌పాస్ 2 ఎంఎల్‌ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

### శనగపచ్చ, పొగాకు లద్దె పురుగు నివారణకు...

తొలిదశలో ఎన్‌పీవీ అనే వైరస్ ద్రావణాన్ని ఎకరాకు 250 ఎల్ఈ, తగినంత నీటిలో కిలో బెల్లం, 100 ఎంఎల్ సాండోవిట్. లేదా టీపాల్, కలిపి సాయంత్రం వేళ పిచికారీ చేయాలి.

## కాయతొలుచు పురుగుతో నష్టం...

కాయ తొలిచే మచ్చల పురుగు చిక్కుడు పైరును ఆశించి అధిక నష్టం కలిగిస్తుంది. లేత ఆకుపచ్చ లార్వాల మీద నల్లని మచ్చలు ఉంటాయి. లార్వాలు ఆకు, పూత, కాయలను గుచ్ఛంగా మార్చి లోపల గూడు చేసి పెరుగుతాయి. కాయల రంధ్రం వద్ద దీని రెట్టలుంటాయి. మొవ్వ, కాయ తొలుచు పురుగు వంగకు ప్రధాన శత్రువు. దీనివల్ల కొన్నిసార్లు దిగుబడి 70 నుంచి 80 శాతం వరకు తగ్గుతుంది. తల్లి పురుగులు వలయాకారపు గుడ్లను ఒక్కొక్కటిగా ఆకులు, మొవ్వులు, పూమొగ్గల మీద పెడతాయి. పెరిగిన లార్వాలు లేత గులాబీ రంగులో ఉంటాయి. చిన్న మొక్కల దశలో లార్వాలు ఆకు కాడలోకి, పెద్ద ఆకుల మధ్య ఈనెలోకి, లేత మొవ్వలలోకి తొలిచి చొచ్చుకుపోతాయి. తొలిచిన ప్రదేశంలో పురుగులు విసర్జించే నల్లటి రెట్టలు గమనించవచ్చు. ఈ దశలో ఆశించిన మొక్కల ఆకులు, మొవ్వ వడలి ఎండిపోతాయి.

### నివారణ...

చిక్కుడులో కాయతొలుచు మచ్చల పురుగు నివారణకు క్లోర్‌పైరిపాస్ 2 ఎంఎల్ లేదా క్వినాపాస్ లేదా ఇయామెక్టిన్ బెంజోమేట్ 0.4 గ్రాములను లీటరు నీటికి కలిపి ఎకరాకు 200 మిల్లీలీటర్ల ద్రావణాన్ని పిచికారీ చేయాలి.

## తోట కూరల్లో రకాలు...

తోట కూరలో సుమారు ఎనిమిది రకాలున్నాయి. ఆర్ఎన్, ఎ–1, కో–1, పూసా చోటి చౌలై, పూసాబడి చౌలై, పూసాకీర్తి, పూసా కిరణ్, పూసాలాల్, చౌలై, అర్కసుగుణ, ఆర్కఅరుణ (ఎర్రతోటకూర) రకాలను ఎంపిక చేసుకోవచ్చు. విత్తనం నాటిన 25 రోజులకు మార్కెట్ చేసుకునే అవకాశమున్న సిరి రకాన్ని కూడా సాగుచేసుకోవచ్చు.

### విత్తనం నాటే విధానం...

తోట కూర సాగుకు ఇసుకతో కూడిన గరపనేలలు అనుకూలం. నీరు నిలిచే బంకమట్టి ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 నుంచి 5 సార్లు బాగా దున్నాలి. ఆఖరి దుక్కిలో ఎకరానికి 6 టన్నుల పశువుల ఎరువు వేసి కలియ దున్నాలి. ఆ తర్వాత చదును చేసి మడులు చేయాలి. సన్నటి ఇసుకతో విత్తనాలు కలిపి మడుల్లో వెదజల్లాలి. నారు పెంచి మొక్కల్ని కూడా నాటుకోవచ్చు. చల్లడానికి ఎకరాకు రెండు కిలోల విత్తనం అవసరం కాగా, నారు కోసం కిలో విత్తనం సరిపోతుంది.

విత్తనం నాటిన ఒకటిరెండు రోజుల్లో ఒక టిన్నర లీటర్ల డ్యూయల్ మందులో 200 లీటర్ల నీటిని కలిపి నేలపై పిచికారీ చేయాలి. ఇలా చేస్తే కలుపును నివారించవచ్చు. ఆఖరి దుక్కిలో పశువుల ఎరువుతో పాటు ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులు వేసి కలియదున్నాలి. కత్తిరింపుల ద్వారా ఆకు కోసుకునే రకాలకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి కత్తిరింపు తర్వాత ఒక భాగం వేసి నీరు పెట్టాలి.

# కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

- నేరసమీక్ష సమావేశంలో ఎస్పీ సత్యఏసుబాబు
- జూలైలో నమోదైన కేసులపై లోతుగా చర్చ

ఒంగోలు క్రైం :

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు జరిగిన తీవ్రమైన నేరాలపై నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ సత్య ఏసుబాబు ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలోని ఐటీ కోర్ సెంటర్‌లో నిర్వహించిన నేరసమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమైన కేసుల్లో దర్యాప్తు తీరు, పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సాధించిన ఫలితాలపై సమీక్షించారు. అదేవిధంగా గత జూలై నెలలో నమోదైన కేసుల గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఒక్కో సర్కిల్ పరిధిలో ఎన్ని కేసులు దర్యాప్తులో ఉన్నాయి, ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్న సమాచారం సేకరించారు. వరకట్న కేసులు, హత్య కేసుల గురించి లోతుగా సమీక్షించారు. పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకుని వాటి దర్యాప్తునకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసులు , జాతీయ, రాష్ట్రీయ మానవ హక్కులకు సంబంధించిన కేసులు, మెజిస్ట్రీరియల్ విచారణలు, ముఖ్యమైన పాలనాపరమైన కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. సమీక్ష సమావేశంలో ఏఆర్ ఏఎస్పీ టి.శివారెడ్డి, మార్కాపురం ఓఎస్డీ కె.లావణ్యలక్ష్మి, డీసీఆర్‌బీ డీఎస్పీ బి.మరియదాస్, ఎస్‌బీ డీఎస్పీ ఉప్పుటూరి నాగరాజు, సీసీఎస్ డీఎస్పీ కేశన వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ డీఎస్పీ జె.రాంబాబు, ఏఆర్ డీఎస్పీ ఎస్.లక్ష్మీనారాయణరెడ్డి, ఒంగోలు, చీరాల, మార్కాపురం, కందుకూరు డీఎస్పీలు గుంటుపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ ప్రేమ్‌కాజల్, రామాంజనేయులు, కె.ప్రకాశరావు, న్యాయసలహాదారు టి.పురుషోత్తమరావు, జిల్లాలోని సీఐలు, గిద్దలూరు సర్కిల్ ఎస్సైలు పాల్గొన్నారు.



నేరసమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సత్యఏసుబాబు

### రహదారి భద్రతపై అవగాహన పెంచాలి...


రహదారి భద్రతపై ప్రజలు, వాహనదారుల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎస్పీ సత్య ఏసుబాబు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలోని ఐటీ కోర్ సెంటర్‌లో పోలీస్, రవాణా అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ నెలలో హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాల్లో 12 మంది చనిపోయారన్నారు. న్యాయవ్యవస్థ కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. రవాణా శాఖ ఉప కమిషనర్ సీహెచ్‌వీకే సుబ్బారావు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి కచ్చితంగా హెల్మెట్ ధరించాలని నిబంధన విధించినట్లు వివరించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపినా, మద్యం సేవించి వాహనం నడిపినా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అలాంటి వారి డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. సమీక్షలో జిల్లాలోని పోలీస్ అధికారులతో పాటు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు గోపీనాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## 25 ప్రాంతాల్లో వర్షాలు

ఒంగోలు టౌన్ : జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ప్రాంతాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కంభం 16 మిల్లీమీటర్లు, యద్దనపూడి 15, తర్లుపాడు 14.4, బల్లికురవ 14.2, మార్కాపురం 14.2, పుల్లలచెరువు 10.4, దొనకొండ 10, సంతమాగులూరు 9.2, మార్టూరు 9.2, కురిచేడు 6.4, పొన్నలూరు 6.2, ఒంగోలు 4.8, దోర్నాల 4.6, నాగులుప్పలపాడు 4.2, వలేటివారిపాలెం 4.2, పెద్దారవీడు 4.2, కొండపి 3.8, బేస్తవారపేట 3.2, ముండ్లమూరు 2.6, హనుమంతునిపాడు 2.4, అద్దంకి 2.2, మద్దిపాడు 1.8, దర్శి 1.8, త్రిపురాంతకం 1.8, వేటపాలెంలో 1.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107 మిల్లీమీటర్ల సగటు వర్షానికిగాను ఇప్పటివరకు 184.1 మిల్లీమీటర్లు నమోదైంది.

## నేడు లోకాయుక్తకు కలెక్టర్

ఒంగోలు టౌన్ : ఈ నెల 31వ తేదీ ఉప లోకాయుక్తతో కేసు విషయమై కలెక్టర్ వీ వినయ్‌చంద్ హైదరాబాద్ వెళ్లారు. జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఇన్‌చార్జి కలెక్టర్‌గా విధులు నిర్వర్తించనున్నారు.



రాజాపానగల్‌రోడ్డులో..



ఆర్టీసీ కాలనీలో..



భీమరాజువారివీధిలో..



గాంధీరోడ్డు బంగారు దుకాణాల వద్ద..



# ఏకదంతాయ నమోస్తుతే..

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథున్ని వివిధరూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం నిర్వహించారు.

*- ఒంగోలు కల్చరల్*






అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు సాంస్త్రీయ నృత్యం, కోలాటం

## వినాయకునికి బాలినేని ప్రత్యేక పూజలు

ఒంగోలు అర్బన్ :

వినాయకచవితి సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన పలు వినాయక విగ్రహాల పందిళ్ల వద్దకు వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత గాంధీనగర్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు ఎన్ కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్దకు వెళ్లి పూజలు చేశారు. అనంతరం వంటవారి కాలనీ, గాంధీరోడ్డు, ప్మ్నగుచెట్టు సెంటర్, సుజాత నగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పాల్గొన్నారు. రాత్రికి గాంధీరోడ్డులో బంగారు దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని వద్ద పూజలు చేశారు. బాలినేనితో పాటు వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, రాష్ట్ర అదనపు కార్యదర్శి చుండూరి రవి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై నాగరాజు, నగర అధ్యక్షుడు శింగరాజు వెంకట్రావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కటారి శంకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



వినాయకుని విగ్రహంవద్ద పూజలు చేస్తున్న బాలినేని

## మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి

**ఒంగోలు అర్బన్ :** మాస్టర్ ప్లాన్ ప్రకారం నగరాభివృద్ధి జరగాలని నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటకృష్ణ అన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో బుధవారం మాస్టర్‌ప్లాన్‌పై సమావేశం నిర్వహించి చర్చించారు. సమావేశంలో పట్టణ ప్రణాళికా విభాగం అసిస్టెంట్ సిటీప్లానర్ కె వెంకటేశ్వర్లు, రెవెన్యూ విభాగం అధికారులు, విద్యుత్ శాఖ, రవాణాశాఖ, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంబా ఆధ్వర్యంలో నేత్రదాన వాగ్దానం

**ఒంగోలు సెంట్రల్ :** కార్నియా అంధత్వ ముక్త భారత అభియాన్ ఆధ్వర్యంలో నేత్రదాన వాగ్దానం కార్యక్రమాన్ని బుధవారం స్థానిక రంగరాయుడు చెరువు కట్టపై నిర్వహించారు. ఈ సందర్భంగా కాంబా చైర్మన్ బి. బాలాజీ మాట్లాడుతూ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా వాకర్స్ అసోసియేషన్ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 35 మంది నేత్రదానానికి ఆంగీకారం తెలిపి వాగ్దాన పత్రాలు అందించారు. ాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సీతారామయ్య పాల్గొన్నారు. నేత్రదాన వాగ్దానం చేయాలనుకునేవారు 9848516196 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలు

**కొత్తపట్నం:** గుర్తుతెలియని వాహనం ఢీకొని ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన కొప్పోలులోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే..అల్లూరు గ్రామానికి చెందిన మిండాల నరేష్, కలకోలు ఫణికుమార్, తుంపల ఏసుబాబులు ఒంగోలులో పెయింటింగ్ పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సమయంలో గుర్తతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.ఆంజనేయులు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బాలినేని

**ఒంగోలు అర్బన్:** పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి నూతనంగా నియమితురాలైన మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరెడ్డి అరుణకు సూచించారు. ఈ మేరకు బాలినేని నివాసంలో అరుణ పుష్పగుచ్ఛం అందచేసి బాలినేనికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గంగాడ సుజాత, రమణమ్మ, బడుగు ఇందిర, పల్లా అనూరాధ, రాజేశ్వరి, కోటేశ్వరి, ముంతాజ్, సల్మా, మరియమ్మ ఉన్నారు.



బాలినేనిని పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహిళలు

## భక్తిశ్రద్ధలతో గోపూజ



**ఒంగోలు కల్చరల్:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక బృందావన నగర్ 4వ లైనులో బుధవారం గోపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జిల్లెళ్లమూడి వెంకటేశ్వర్లు, అరుణకుమారి దంపతులు ఆధ్వర్యం వహించారు. వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాదాలను అందచేసారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు బి. సీతారామయ్య, వై భానుసుధాకర్, డి. తిరుపతిస్వామి, ప్రసాదరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**సర్వేరెడ్డిపాలెం (ఒంగోలు రూరల్):** ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వాటిని పెంచడం ద్వారా పర్యావరణంలో సమతుల్యత ఏర్పడుతుందనీ ఏపీఎం కె.విజయకుమారి అన్నారు. సర్వేరెడ్డిపాలెంలో పాఠశాల ఆవరణలో, రోడ్ల వెంబడి, చెరువు గట్లపై, ప్రభుత్వ స్థలాల్లో 320 మొక్కలు నాటారు. డ్వాక్రా సంఘాల మహిళలు, వీఓలు, సీసీలు పాల్గొన్నారు.

## నేడు సైకత గణపతి నిమజ్జనోత్సవం

**ఒంగోలు కల్చరల్ :** వలంటరీ ఎన్విరాన్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 5 గంటలకు స్థానిక అంజయ్యరోడ్డు ఉగ్గులకుంటలో సైకత గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు జి. వీరభద్రాచారి తెలిపారు. నిమజ్జనానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆయన ఆవిష్కరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ పురందరదాసు, కె. ఈశ్వరరావు, పి. పిచ్చయ్య, గంటా శ్రీనివాసరావు, కేతా చలపతిరావు, మద్దులూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అలరించిన వినాయక కవి సమ్మేళనం

**ఒంగోలు కల్చరల్:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక వీఐపీ రోడ్డులో బాలభక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక కవి సమ్మేళనం భక్తులను అలరించింది. కార్యక్రమానికి పద్యసారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షుడు చదలవాడ లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహించారు. పద్యకవులు మాగంటి శ్రీరామమూర్తి, పింగళి పూర్ణచంద్రరావు, దర్శి బాలసుబ్రహ్మణ్యం, పింగళి శ్రీనివాసరావు, కురిచేటి ఝాన్సీలక్ష్మీబాయి, సీహెచ్ భాస్కరరావు, చింతలపాటి సుబ్రహ్మణ్యశర్మ, కొండపి కోటేశ్వరరావు, రావినూతల వరలక్ష్మి కవిసమ్మేళనంలో పాల్గొని వినాయక వైభవాన్ని ప్రస్తుతించారు. నిర్వాహకులు కవులను ఘనంగా సత్కరించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాలనీల్లో పర్యటించిన కమిషనర్



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ వెంకటకృష్ణ

**ఒంగోలు అర్బన్ :** నగరపాలక పరిధిలో పలు కాలనీల్లో నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటకృష్ణ బుధవారం పర్యటించారు. బలరాంకాలనీ, పునుగుపాటి కాలనీ, మిలటరీ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో అక్కడి సమస్యపై ఆరాతీశారు. నీటి ఇబ్బందులు, పారిశుధ్య సమస్యలపై ప్రజలతో మాట్లాడారు. కాలనీల్లో నిర్మిస్తున్న డ్రైనేజీలు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు సూచించారు.

# ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

## మాదిరి ప్రశ్నలు

**1.** ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

**2.** ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

**3.** కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

**4.** గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

**5.** కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

**6.** మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

**7.** కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

**8.** మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

**9.** జతపరచండి.

| రాజవంశం | రాజధాని |
|---|---|
| i) చౌహాన్‌లు | a) అన్హిల్‌వాడ్ |
| ii) పరమారులు | b) ఖజురహో |
| iii) సోలంకీలు | c) గౌర్ |
| iv) చందేలులు | d) ధారానగరం |
| v) సేన | e) అజ్మీర్ |

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

**10.** పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

**11.** మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

**12.** కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

**13.** చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

**14.** ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

**15.** తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

**16.** ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

**17.** ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

**18.** కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మొంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

**19.** టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

**20.** ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

**21.** ‘ప్రతీహారులు’ అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

**22.** త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

**23.** కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

**24.** ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

**25.** ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

**26.** పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

**27.** మహమ్మద్ బీన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

**28.** అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

**29.** గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

**30.** సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

**31.** కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

**32.** గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

**33.** ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

**34.** జతపరచండి.

| | |
|---|---|
| i) జయనకుడు | a) కుమారపాల చరిత్ర |
| ii) రాజశేఖరుడు | b) మాలతీ మాధవం |
| iii) హేమచంద్రుడు | c) ప్రబోధ చంద్రోదయం |
| iv) భవభూతి | d) పృథ్వీరాజ విజయం |
| v) ఆనందవర్ధనుడు | e) కర్పూర మంజరీ |

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

**35.** కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

**36.** ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

**37.** ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

**38.** ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

**39.** విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

**40.** ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

**41.** హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

**42.** ‘సూర్య శతకం’ రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

**43.** కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

**44.** హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

**45.** కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

**46.** ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

**47.** హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

**48.** కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

**49.** రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

**50.** ‘రాజశ్రీ’ ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

**51.** కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

**52.** జతపరచండి.
పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ
అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు
1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

**53.** సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

**54.** కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

**55.** ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

**56.** హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

**57.** కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 1 | 3) 2 | 4) 4 | 5) 1 |
| 6) 3 | 7) 4 | 8) 1 | 9) 2 | 10) 2 |
| 11) 1 | 12) 3 | 13) 2 | 14) 1 | 15) 3 |
| 16) 1 | 17) 2 | 18) 3 | 19) 4 | 20) 2 |
| 21) 4 | 22) 2 | 23) 2 | 24) 1 | 25) 3 |
| 26) 2 | 27) 1 | 28) 1 | 29) 4 | 30) 4 |
| 31) 4 | 32) 1 | 33) 2 | 34) 3 | 35) 2 |
| 36) 4 | 37) 1 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 1 | 42) 4 | 43) 2 | 44) 4 | 45) 3 |
| 46) 4 | 47) 1 | 48) 2 | 49) 3 | 50) 3 |
| 51) 4 | 52) 4 | 53) 1 | 54) 2 | 55) 3 |
| 56) 3 | 57) 4 | | | |



పి. నీలకంఠయ్య
జెడ్పీహెచ్ఎస్,
కమ్మకంద్రిగ,
చిత్తూరు జిల్లా.

# టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..

**పదో తరగతి బయాలజీ ప్రత్యేకం**

**పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..**

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

**నిర్మాణాత్మక మూల్యాంకనం:** ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు. ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

**జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు**

1) రాత అంశాలు – 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు–10 మార్కులు
3) ప్రయోగశాల పనులు – 10 మార్కులు
4) లఘు పరీక్ష–20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

**జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:**

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

**1. రాత పనులు - నోటు పుస్తకాలు:** పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందు కోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

**2. ప్రాజెక్ట్ పని:** పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.

**కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.**

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ – పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

**3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ**

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

**ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..**

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

**4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్):** పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

**సంగ్రహణాత్మక మూల్యాంకనం:** బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

**సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్**

| విద్యా ప్రమాణాలు | వెయిటేజీ | మార్కులు |
|---|---|---|
| విషయావగాహన | 40% | 16 |
| ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం | 10% | 4 |
| ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు | 15% | 6 |
| సమాచార నైపుణ్యాలు | 15% | 6 |
| బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం | 10% | 4 |
| నిజ జీవిత వినియోగం, ప్రశంస | 10% | 4 |

| ప్రశ్న రకం | ప్ర. సం. | మార్కులు | మొత్తం |
|---|---|---|---|
| స్వల్ప సమాధానం | 4 | 4 | 4×4=16 |
| లఘురూపం | 5 | 2 | 5×2=10 |
| దీర్ఘ సమాధాన ప్రశ్నలు | 4 | 1 | 4×1=4 |
| బహుళైచ్ఛికం | 20 | 1/2 | 20×1/2=10 |

# The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad

**B POs, Clerks Special**

**M**

1 . man mayThe Banking Ombudsman reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set upWho among the follow the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI
b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing canWho among the follo issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balanceAs per the latest audite sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt nCompensation amo exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorityAs per the Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 . 500 withCurrency note of Rs. have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms areWhich of the following used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARDIf the fourth letter in PA is 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 . registraThe validity of the GST tion certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 . nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15 . The Headquarters of Tra
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

**K**

| | | | |
|---|---|---|---|
| 1) e | 2) d | 3) d | 4) a |
| 5) a | 6) e | 7) d | 8) c |
| 9) c | 10) d | 11) c | 12) c |
| 13) c | 14) e | 15) b | 16) c |

## గుర్తించండి


raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| b | p | b | i | h | t | h | b | b |
| r | g | r | k | w | n | i | w | r |
| e | l | a | z | m | f | k | j | a |
| h | o | n | a | v | o | e | o | f |
| c | g | c | p | b | n | u | p | t |
| a | v | h | j | g | q | z | t | u |
| e | c | n | z | t | i | w | i | k |
| t | r | e | t | a | e | w | s | t |
| i | l | o | l | i | p | o | p | j |

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

## దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



## నాన్నా చెప్పవా?

### పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



## నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



## కనుక్కోండి




## ఔనా!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



## కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



## రంగులు వేయండి



# జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారుల సత్తా

ఒంగోలు :

జాతీయ స్థాయి పెంకాక్ శిలాట్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు 17 పతకాలను కైవసం చేసుకున్నారు. టీం, వ్యక్తిగత విభాగాల్లో వీటిని సాధించారు. ఇటీవల పంజాబ్, అమృత్‌సర్‌లో 18 నుంచి 29 వరకు జరిగిన జాతీయస్థాయి పెంకాక్ శిలాట్ పోటీల్లో మన జిల్లాకు చెందిన 13 మంది క్రీడాకారులు ఈ పతకాలను కైవసం చేసుకున్నారు. ఏపీ నుంచి మొత్తం 35 మంది క్రీడాకారులు పాల్గొనగా 25 పతకాలు లభించాయన్నారు. ప్రకాశం జిల్లా నుంచి 13 మంది పాల్గొని 17 పతకాలను కైవసం చేసుకున్నారన్నారు. క్రీడాకారులు పునీత్ చక్రవర్తి రాథోడ్, పి.సుష్మిత కిరణ్, ఆర్.నిఖిత, కె.అభిషిక్తా, పి.యశశ్విని, పి.గిరీష్, పి.వర్షిత్, కె.హర్ష, జి.సందీప్, ఎస్కే అఫ్రాష్, జి.యస్వాత్, జి.శ్రీనాథ్ ఒంగోలు చేరుకున్నారు. వీరికి పెంకాక్ శిలాట్ రాష్ట్ర కార్యదర్శి పి.శివకుమార్, శిక్షకులు మనోజ్‌సాయి, క్రీడాకారులు తల్లిదండ్రులు డాక్టర్ బాలాజీనాయక్, సుబ్బారావు, ఉదయ్‌గ్రేస్, బాబ్జీ తదితరులు అభినందనలు తెలిపారు.


పతకాలు సాధించిన పెంకాక్ శిలాట్ క్రీడాకారులు

# ఎన్‌ఎఫ్‌టీఈ జిల్లా మహాసభ రేపు

– గిద్దలూరులో..

**ఒంగోలు సబర్బన్ :** నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయీస్ (ఎన్‌ఎఫ్‌టీఈ)జిల్లా మహాసభ సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్నారు. ఈమేరకు యూనియన్ జిల్లా కార్యదర్శి వాడపల్లి రామలింగం తెలిపారు. గిద్దలూరులోని వితా సుబ్బరత్నం కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 'బీఎస్ఎన్ఎల్ సర్వీసుల అభివృద్ధి–ఉద్యోగుల పాత్ర' అనే అంశంపై సదస్సు జరుగుతుందన్నారు. జనరల్ మేనేజర్ బి.చంద్రసేనతోపాటు ఏఐటీయూసీ నాయకులు, రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా నాయకులు హాజరవుతున్నారని చెప్పారు.

# కేక్స్ అండ్ కుకీస్ తయారీలో శిక్షణ

- సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రారంభం
- అభ్యర్థులు శిక్షణ కేంద్రంలో సంప్రదించవచ్చు



**ఒంగోలు :** సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ బ్యాంకుపై ఉన్న శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ టూరిజం ఆవరణలో కేక్స్ అండ్ కుకీస్ తయారీలో మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. గురువారం నుంచి శనివారం వరకు ఈ శిక్షణ ఉంటుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణ మధ్యాహ్నం 2 గంటలకు ముగుస్తుంది. దీనిని వినియోగించదలచినవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇందుకుగానూ ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాలి. ప్రతి రోజూ 7 వెరైటీల చొప్పున మూడు రోజుల్లో 21 వెరైటీల గురించి శిక్షణ ఉంటుంది. పూర్తి వివరాలకు 96663 72301 నంబర్‌ను సంప్రదించాలి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందిస్తారు. ఔత్సాహికులు నేరుగా శిక్షణ ఇచ్చే కార్యాలయానికి వెళ్లి అర్హత పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు.

సాక్షి మైత్రి మహిళ



# హ్యాండ్‌బాల్ సబ్‌జూనియర్ టీం ఇదే..

ఒంగోలు:

హ్యాండ్‌బాల్ సబ్‌జూనియర్ బాలుర క్రీడాజట్టు ఎంపిక బుధవారం స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. ఎంపిక ప్రక్రియను హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.కోటేశ్వరరావు, ఈసీ సభ్యులు నరసింహారావు, వ్యాయామ ఉపాధ్యాయులు గురుప్రసాద్, ఆంజనేయులు, ప్రసాద్, విజయ్‌కుమార్, సౌజన్య, అరుణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాజట్లు సెప్టెంబర్ 2,3 తేదీల్లో కృష్ణా జిల్లా విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.


ఎంపికైన బాలుర జట్టులోని సభ్యులు

## జట్టు సభ్యులు

వి.సాయిభరత్ (ప్రతిభ జూనియర్ కాలేజీ, ఒంగోలు), ఎం.రామరాజు (జెడ్పీహెచ్‌ఎస్, మేదరమెట్ల), ఎస్.రామస్వామి (టీఆర్‌ఆర్ జూనియర్ కాలేజీ, కందుకూరు), కె.సుబ్బారావు, బి.సాయిగోవర్దన్, ఎస్కే కరిముల్లా, ఎన్.మురళీకృష్ణ (జెడ్పీహెచ్‌ఎస్ మేదరమెట్ల), ఎం.కృపానిధి (ఏపీ సాంఘిక సంక్షేమశాఖ జూనియర్ కాలేజీ, అర్ధవీడు), జి.ఆనంద్(జీహెచ్‌ఎస్ సింగరాయకొండ), ఆర్.ప్రసన్న (జెడ్పీహెచ్‌ఎస్ వెల్లలచెరువు), కె.కొండలరావు (జీహెచ్‌ఎస్ పామూరు), కె.యలమంద(జెడ్పీహెచ్‌ఎస్ కరువది), సీహెచ్ రాజ్‌కిరణ్ (డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నతపాఠశాల, ఒంగోలు), ఎ.హర్షవర్ధన్‌రెడ్డి (జెడ్పీహెచ్‌ఎస్ ఆలూరు), పి.మనోజ్ (జెడ్పీహెచ్‌ఎస్ పేర్నమిట్ట)

# నాగంబొట్లపాలెం సొసైటీ అధ్యక్షుడు రాజీనామా

**తాళ్లూరు :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, నాగంబొట్లపాలెం పీఏసీఎస్ అధ్యక్షుడు పులి అంజిరెడ్డి బుధవారం తన పదివికి రాజీనామా చేశారు. ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సంస్థకు ప్రజాస్వామికంగా ఎన్నికైన పాలక వర్గాన్ని.. సహకార కమిషనర్ మురళి, మార్కాపురం డివిజన్ ఆఫీసర్ పి. రాజశేఖర్, అసిస్టెంటు రిజిస్ట్రార్ జి. రవిరాజశేఖర్‌లు పైశాచిక వేధింపులకు గురి చేయడానికి నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే జిల్లాలో 168 మంది సొసైటీ అధ్యక్షులకుగాను 120 మంది వరకు రాజీనామా చేసినట్లు వివరించారు. అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా అంతా మద్దతు తెలిపాలని కోరారు.


పులి అంజిరెడ్డి


# నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

- పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి
- జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

**ఒంగోలు టౌన్ :** గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని పునరావాస కాలనీల్లో మౌలిక వసతులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పునరావాస కాలనీల్లో పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని పునరావాస గ్రామాలైన గడియపూడి, ఎర్రబాలెం, మణికేశ్వరం, అనమనమూరు, చిన్నమల్లవరం, బూరేపల్లి, తమ్మవరం, ధేనువకొండ, గార్లపాడు, తిమ్మారెడ్డిపాలెం, కొటికలపూడిలోని 25 కాలనీల్లోని పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ పనులు సత్వరం పూర్తి చేయాలని కోరారు. పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రహరీ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. శ్మశాన వాటికలకు భూములు గుర్తించాలన్నారు. అవసరమైన జాబ్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణకు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ˆపరిహారం వెంటనే అందేలా చూడాలని చెప్పారు. భూసేకరణ స్పెషల్ కలెక్టర్ సుదర్శనం, గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉదయభాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మర్ధన్ అలి, తదితర అధికారులు పాల్గొన్నారు.


సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

# my సెల్ఫీ గణేశ..!



గణేశ్ నవరాత్రి ఉత్సవాలతో ఊరూవాడ హోరెత్తుతోంది. వినాయకునికి భక్తితో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. చాలా ప్రదేశాల్లో విగ్రహాలు ఇప్పటికే నిమజ్జనానికి తరలి వెళ్లాయి. పలు చోట్ల ఔత్సాహికులు తాము కొలిచిన విగ్రహాలతో ఫొటోలు దిగి 'సాక్షి' నిర్వహిస్తున్న 'సెల్ఫీ విత్ గణేశ'కు పంపిస్తున్నారు. చివరి రోజు బుధవారం పంపిన చిత్రాల్లో కొన్ని..

- సాక్షి, ఒంగోలు



జి.ఎస్.నాగేంద్ర, మార్కాపురం



గరటయ్య కాలనీ యూత్, వలపర్ల, మార్టూరు మండలం



సుచి, ఆశా, ఒంగోలు



చందు, అయ్యప్ప, బ్రహ్మి, రెడ్డి హాస్టల్, ఒంగోలు



పృథ్వీ, గోపి, ధారావారిపేట, ఒంగోలు



కంరేష్ జాదవ్, అద్దంకి



గద్దలగుంట రామాలయం, ఒంగోలు



అఖిల్ అండ్ ఫ్రెండ్స్, గద్దల గుంట, ఒంగోలు



పవన్ అశ్విన్, చీమకుర్తి



గణేశునికి బాలుడి పూజ



సత్యసాయి, వేములకోట మార్కాపురం



అన్నమయ్య, నాగేశ్వరరావు, వలపర్ల, మార్టూరు మండలం



శాన్వీ రెడ్డి, విరాట్ నగర్, ఒంగోలు



సునీల్‌కుమార్, చీరాల



భరత్, పార్థు, ఈపూరుపాలెం

## భక్తులందు నందనవనం శ్రీకాంత్ వేరయా!!

ఒంగోలు కల్చరల్ : బంకమట్టితో 15 ఏళ్లుగా వినాయక ప్రతిమ తయారు చేసి పూజలు నిర్వహిస్తూ భక్తిలో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఓ యువకుడు. విగ్రహం తయారీలో, అలంకరణలో తనదైన శైలిని ప్రదర్శిస్తున్నాడు. ఒంగోలులోని విన్నకోటవారి వీధికి చెందిన నందనవనం శ్రీకాంత్ స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ చదువుతున్నాడు. కొత్తపల్లి శేషయ్య అనే ఆయన ఇటుక రాయిపై బంకమట్టితో చిన్నచిన్న వినాయకులను తయారు చేయడం బాల్యం నుంచి గమనించిన శ్రీకాంత్.. స్వయంగా బంకమట్టి వినాయక విగ్రహం తయారీకి పూనుకున్నాడు. ఏటా వినాయక విగ్రహం తయారీలో వైవిధ్యం చూపిస్తూ ప్రత్యేకత చాటుతున్నాడు. వినాయక విగ్రహానికి అవసరమైన బంకమట్టిని ముక్తినూతలపాడు చెరువు నుంచి సేకరిస్తున్నాడు. అలంకరణ ఆభరణాలను కూడా ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నాడు. ఈ కృషిలో శ్రీకాంత్‌కు తన అక్క చీమలమర్రి లక్ష్మీకల్యాణి, శివదేవుని అజయ్, పిల్లుట్ల అవినాష్ , మన్నం తేజతోపాటు తల్లిదండ్రులు నందనవనం నాగేశ్వరరావు, హనుమాయమ్మ, టంగుటూరి అనసూయమ్మ అండగా నిలుస్తున్నారు. శ్రీకాంత్ రూపొందించిన బంకమట్టి వినాయక ప్రతిమను చూసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో వస్తున్నారు.

### నిమజ్జనం ఇంట్లోనే..

వినాయక ప్రతిమను నిమజ్జనం చేసేందుకు ఇంట్లోనే ఒక ప్రత్యేక తొట్టి ఏర్పాటు చేశారు. తొట్టిలో నీటిని పోసి నిమజ్జనం చేస్తారు. అనంతరం బంకమట్టిని కొంత పెరటి చెట్లకు వేసి మిగిలింది గుండ్లకమ్మ నదిలో కలుపుతారు. ఇలా ఏటా క్రమం తప్పకుండా చేస్తున్నారు. గురువారం బంకమట్టి వినాయకునికి నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ 'సాక్షి'కి తెలిపారు.



మట్టి గణపతి ప్రతిమతో శ్రీకాంత్ కుటుంబ సభ్యులు



హరిప్రసాద్, శ్యామ్, శివాజి, కరేడు



దేవర్ష్, చేతన్, కరేడు



సామాన్య, ఎం.ఎం.రోడ్, ఒంగోలు



ఎస్.కె.ఫరీద్‌వలి, సంతపేట, ఒంగోలు



రాము, దరిమడుగు



ఎ.సుబ్బారావు, పాకల



సుమలత, చీరాల



# బండి తీయాలంటే.. భయపడాలంతే!

- కొత్త మోటారు వాహన చట్టం అమలైతే చుక్కలే
- నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా
- ట్రాఫిక్ విధులూ చేయాలి

సాక్షి, ఒంగోలు :

ఇంటిలో వాహనం ఉన్న తల్లిదండ్రులు బండి తాళాలు పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాల్సిందే. మైనార్టీ తీరని పిల్లలకు వాహనాలు ఇచ్చి పంపారో ఇక మీరు బుక్కవ్వాల్సిందే. రూ.వేలల్లో జరిమానాలు వేసేందుకు కొత్త చట్టం త్వరలో రానుంది. ఇక మందుబాబులైతే మద్యం తాగి డ్రైవింగ్ చేసినా, లైసెన్సులు లేకుండా పోలీసులకు చిక్కినా వారు వేసే ఫైన్లకు మత్తు దిగి పోతుంది. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేయనుంది. నూతన చట్టం ద్వారా రోడ్డు ప్రమాదాల బాధిత కుటుంబాలకు ఊరట కలిగించే విషయం ఏంటంటే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం రూ.25వేల నుంచి రూ.2లక్షలకు పెరగనుంది. రహదారి నిబంధనల్ని ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాల్ని నడుపుతున్న కారణంగా జరిగే ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను అంధకారంలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా కేంద్రం కొత్త చట్టం తేవాలని ఇది వరకే సంకల్పించింది. అంతర్జాతీయ ప్రమాణాల మేరకు 2020 నాటికి దేశంలో 50శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించే ప్రణాళికతో దీన్ని రూపొందించారు. ఇప్పటికే లోక్‌సభలో ఈ బిల్లుకు ఆమోదం లభించగా మరికొద్ది రోజుల్లో రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. ఇక్కడ కూడా ఆమోదం లభిస్తే ఉల్లంఘనలపై భారీగా జరిమానాలు, శిక్షలు అమలుకానున్నాయి.

### గుడ్ సమారిటన్‌కు పారితోషికం

ఇన్నాళ్లు రోడ్డు ప్రమాద బాధితులకు సాయం అందిస్తే కేసులో సాక్ష్యం పేరిట పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కొత్త చట్టం అమల్లోకి వస్తే ఆ భయం ఉండదు. సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన వారికి కేసులతో సంబంధం లేకుండా చూస్తారు. తాను ఎవరనేది పోలీసులకు లేదా వైద్య సిబ్బందికి వెల్లడించడంగుడ్ సమారిటన్ ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. దీంతో వారికి తగిన పారితోషికం కూడా అందిస్తారు. తయారీదారులకు వాతవాహన ఇంజిన్ ఇతర విడి భాగాల తయారీలో నిర్ణీత ప్రమాణాలను పాటించని తయారీ దారులను ప్రభుత్వం రీకాల్ చేయనుంది. వారిపై రూ.500 కోట్ల జరిమానా విధించేందుకు చూస్తోంది.

### మైనర్లకు వాహనం ఇచ్చారో..

డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా అర్హత లేని బాలల చేతికి వాహనం ఇస్తే కొత్త చిక్కులు కొని తెచ్చుకున్నట్టే. ఒకవేళ బాలలు వాహనం నడుపుతూ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే యజమానికి శిక్ష తప్పదు. అలాంటి సమయాల్లో తమకు తెలియకుండానే వాహనం తీసుకెళ్లారో రుజువు చేసుకోవాల్సిన బాధ్యత యజమానిదే. అప్పుడు ఘటనకు బాధ్యుడైన బాలల్ని జస్టిస్ జువైనెల్ చట్టం కింద శిక్షిస్తారు.

### బాధిత కుటుంబాలకు ఊరట

రోడ్డు ప్రమాద మరణాల్లో బాధిత కుటుంబానికి ప్రభుత్వం రానున్న రోజుల్లో రూ.2లక్షల నష్టపరిహారం అందించనుంది. ఇదివరకూ కేవలం రూ.25వేలు మాత్రమే ఇచ్చేవారు. ప్రతి ప్రమాదంలో బాధితులకు ఆసరాగా నిలిచేందుకు మోటారు వాహనాల ప్రమాద నిధిని ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేక అవసరాలు గల వాహన దారులు వారికి అనువుగా వాహనాలను మార్చుకునే వీలు కల్పించనున్నారు. ప్రమాదాలకు రోడ్డు డిజైన్ల లోపాలు కారణమైతే సంబంధిత కాంట్రాక్టర్, దానికి సంబంధించిన కన్సల్టెంట్లు బాధ్యత వహించాల్సిందే. ప్రమాద బాధితులకు గరిష్టంగా ఆరు నెలల్లోపే థర్డ్ పార్టీ బీమా లభించాల్సిన సొమ్ముపై గరిష్ట మొత్తాన్ని కూడా ఎత్తివేయనున్నారు.

### జరిమానా


మద్యం తాగి వాహనాలు నడిపితే వారి మత్తు దిగడంతో పాటు ఇతర ఉల్లంఘనలకు పాల్పడినా వారికి దిమ్మ తిరగనుంది. తాజా చట్టం ప్రకారం ఇక ముందు భారీ జరిమానాలతో వాత పెట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న రూ.2వేల జరిమానా రూ.10వేలకు పెరగనుంది.

- నిర్లక్ష్యంగా వాహనం నడిపే వారికి ప్రస్తుతం విధిస్తున్న రూ.1000 ఇకపై రూ.5000 కానుంది.
- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.500 జరిమానా విధిస్తున్నారు. ఇకపై దీనికి రూ.5000 వరకు వడ్డన తప్పదు. అతివేగంగా నడిపే వాహనదారులకు రూ.400 వేసే అపరాధ రుసుం భవిష్యత్‌లో రూ.2000కు పెరగనుంది.
- సీటు బెల్టు లేకుండా వాహనం నడిపితే వేసే జరిమనా రూ. 100 నుంచి రూ.వేయికి పెరగనుంది. వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడితే రూ.5 వేలు జరిమానా విధించనున్నారు.



# స్వదేశీ వాలా!

1983 నుంచి దేశీయ నాణేలు సేకరిస్తున్న మర్లపాడువాసి



వివిధ రకాల నాణేలు

మర్లపాడు(టంగుటూరు): పురాత నాణేలను సేకరించడం చాలామందికి హాబీ. ఆ పాత మధురాలను జ్ఞప్తికి తెచ్చి.. వాటిని పదిమందికీ పంచడమే వారి ఉద్దేశం. అయితే టంగుటూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పసుమర్తి సురేష్ నేటి తరంలో నాణేలు సేకరించే పనిలో పడ్డారు. అంటే శతాబ్దాల నాటివి కాకుండా.. ముందు తరాలవారికి ఇప్పటి గుర్తులు పంచేలా 1983 నుంచి నాణేల సేకరణ ప్రారంభించారు. ఇలాంటివి దాదాపు 300 పైగా ఇతని వద్ద ఉన్నాయి. మహాత్మాగాంధీ, నేతాజీ, సర్దార్ వలభాయ్‌పటేల్, చాచా నెహ్రూ, లోక్ నాయక్ జయప్రకాశ్‌నాయక్, బాబూ జగ్జీవన్‌రామ్, భగత్ సింగ్, రాణా ప్రతాప్‌సింగ్, దాదాబాయ్ నౌరోజీ, శ్యాంప్రసాద్ ముఖర్జీ, రవీంద్రనాథ్ ఠాగూర్, ఛత్రపతి శివాజీ, లూయిస్ బ్రెయిలీ, బీఆర్ అంబేడ్కర్, చిత్తరంజన్‌దాస్, బాలగంగాధర్ తిలక్, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, కామరాజ్ నాడార్, సెయింట్ తుకారాం, నారాయణ గురుదేవ్ వంటి మహనీయుల రూపాలు వివిధ నాణేలపై ముద్రించి ఉన్నాయి. పనిలో పనిగా జార్జి ఆరవరాజు(1047), జార్జికింగ్ ఎంపరర్(1947) అబ్రహాంలింకన్ (1960) వంటి నేతలు ఉన్నా నాణేలు, ఆఫ్ఘనిస్థాన్, సిరియా, సెంట్ తదితర విదేశీ నాణాలు కూడా సంపాదించగలిగారు.' నేను పేద కుటుంబానికి చెందినవాడిని. అయినా భవిష్యత్ తరాలకు దేశ నాయకులు గొప్పతనం తెలియజేసి వారిలో జాతీయ భావం కలుగజేయటం కోసం కష్టమైనా నాణేలు సేకరిస్తున్నాను' అని చెప్పారు. ఈయన దగ్గర మరో విశేష లక్షణం ఉంది. తనకు దొరికిన వివిధ రకాల కర్ర ముక్కలను చేతి కర్రలుగా రూపొందించి గ్రామంలోని వృద్ధులకు అందిస్తూ వారికి ఊతమిస్తున్నారు.



తయారు చేసిన చేతి కర్రలు.. సేకరించిన నాణేలతో పసుమర్తి సురేష్